కర్నూలు । నంద్యాల
వార్త
26 డిసెంబర్ 2025 శుక్రవారం పేజీలు 4

## శరవేగంగా.. ముక్కోటీ ఏకాదశి పనులు



**బేతంచెర్ల, డిసెంబరు 25, ప్రభాతవార్త:** ముక్కోటి ఏకదాశి ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అసిస్టెంట్ కమిషనర్ రామాంజనేయులు మద్దిలేటిస్వామి దేవస్థానం నందు ఏర్పాట్లను శరవేగంగా జరిగేలాగ చర్యలు చేపట్టారు. స్వయాన పనుల వద్దకు వెళ్లి ఆయనే పరిశీలిస్తు పలురకాల సూచనలు చేస్తు



పనిలో నాణ్యత లోపించరాదని అదేశిస్తున్నారు. ఇందులో భాగంగా ఉత్సవాల సందర్భంగా నిర్వహించే బండలాగుడు పోటీలు, కబడ్డీ పోటీలను తిలకించేందుకు వచ్చే భక్తులు ప్రేక్షకులకు ఎలాంటి అంతరాయం లేకుండా ఆలయానికి దగ్గరలో ఉన్న దేవస్థానం స్థలంలో ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టడం జరిగింది. అలాగే వాహనాల రద్దీని దృష్టిలోపెట్టుకొని ప్రత్యేక



పార్కును ఏర్పాటు చేస్తున్నట్లు ఈవో తెలిపారు. ఇందులో భాగంగా దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన సత్రాన్ని సందర్శించి అందులో భోజనాల నాణ్యతను ఆయన స్వయాన రుచిచూడడం జరిగింది. అనంతరం సిబ్బందితో సమావేశం నిర్వహించి భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా 28 నుండి 31 వరకు జరిగే ఉత్సవాలను విజయవంతం చేయాలని అదేశించారు.

## గ్రామాల అభివృద్ధికి.. కూటమి ప్రభుత్వం శ్రీకారం

**- ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి**

**మహానంది, డిసెంబరు 25, ప్రభాతవార్త:** గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టి అధిక ప్రాధాన్యత ఇస్తుందని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మహానంది మండలం మసీదుపురంలో రూ.90 లక్షల నాబార్డు నిధులతో నూతనంగా నిర్మించిన బీటీరోడ్డును టీడీపీ క్లస్టర్ ఇంచార్జీ నరాల చంద్ర మౌలీశ్వర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ నరాల జయ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ప్రారంభిం చారు. ముందుగా నాయకులు గజమాలతోస్వాగతం పలికారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ఎంతో కృసిచేస్తుందన్నారు. సిఎం చంద్రబాబు, డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్ గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారన్నారు. ఈకార్యక్రమంలో కెసికెనాల్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి, టీడీపీ మండల అధ్యక్షులు కంచర్ల శివశంకర్ చౌదరి, టీడీపీ మండల మాజీ అధ్యక్షులు ఉల్లి మధు, కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో.. క్రిస్మస్ వేడుకలు..!

- ఉమ్మడి జిల్లాలో ప్రశాంతంగా ప్రార్థనలు
- క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్
- క్రైస్ట్ చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఉమ్మడి కర్నూలు జిల్లాలోని వాడవాడలలో ఉన్న ప్రతి చర్చిలో ప్రార్థనలు జరిగాయి. యేసుక్రీస్తు జన్మదినమైన క్రిస్మస్ రోజును భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ప్రతి చర్చిలో క్రైస్తవ మత పెద్దలు బైబిల్ వాక్యం ద్వారా క్రీస్తు బోధించిన శాంతి సామరస్యం అహింస అనే అంశాలను బోధించారు. కొన్నిచోట్ల రాజకీయ ప్రముఖులు నగర ప్రముఖులు ప్రార్థనలో పాల్గొన్నారు. కర్నూలు నగరంలోని క్రైస్ట్ చర్చిలో మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ ప్రార్థనలో పాల్గొన్నారు.**









**కర్నూలు, డిసెంబర్ 25, ప్రభాతవార్త :** నీతినే బోధించి, నీతి మార్గం లో నడిచిన యేసుక్రీస్తు ను అనుసరించాలని, నీతిగా జీవించాలని పాస్టర్ జీవన్ ప్రతాప్ అన్నారు. స్థానిక ఆర్ ఎస్ రోడ్ లోని యెహోవా షమ్మా చర్చి లో పాస్టర్ బి స్టీవెన్ చార్లెస్, డాక్టర్ ఆర్ ప్రశాంతి స్టీఫెన్ ల ఆధ్వర్యంలో జరిగిన క్రిస్మస్ ఆరాధనలో జీవన్ ప్రతాప్ పాల్గొని వాక్య సందేశం ఇచ్చారు. చర్చి గాయక బృందం జయంతి, హిప్పీ, శిరీష, సురేఖ, కల్యాణీ క్రిస్మస్ గీతాలను అద్భుతంగా ఆలపించారు. బిషప్ చర్చిలో బిషప్ సంతోష్ ప్రసన్న రావు వాక్య సందేశం ఇచ్చారు. హోసన్నా ప్రార్థనా మందిరంలో పాస్టర్ ఫ్రెడ్డీ పాల్ క్రిస్మస్ ప్రాశస్త్యాన్ని వివరించారు. సి క్యాంప్ లోని ప్రార్థనా మందిరంలో పాస్టర్ సజీవన్ క్రిస్మస్ సందేశం ఇచ్చారు. హోరేబు చర్చిలో పాస్టర్ సంసోనన్న దైవ సందేశం ఇచ్చారు. కర్నూలు శరీరం నగర్ సిఎస్ఐ చర్చిలో పాస్టర్ రంజిత్ కుమార్ వాక్యోపదేశం చేశారు. ఏసుక్రీస్తు బోధించిన బోధనల ప్రతి మనిషి ఇతరుల పట్ల ప్రేమ చూపించాలన్నారు యేసు క్రీస్తు ప్రభువు సర్వ మానవాళి కోసం జన్మించాడని మానవ మానవాళి కోసమే ప్రాణ త్యాగం చేశారని మరణాన్ని జయించి తిరిగి లేచాడు అన్నారు ఆయన జీవితంలో చూపించిన ప్రేమ కరుణ మనకు ఆదర్శంగా ఉండాలని సాటివారిని ప్రేమించాలని ఇతరుల సహాయకారిగా మనం ఉండాలని బోధించారు. చర్చిలో జరిగిన క్రిస్మస్ కార్యక్రమాల్లో సంఘస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కర్నూలు నగరంలోని క్రైస్ట్ చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చర్చి ప్రతినిధులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బిషప్ సంతోష్ ప్రసన్న రావు, వైస్ ప్రెసిడెంట్ మేకల రాజేంద్ర బాబు, డినరీ చైర్మన్ థీయోడోరు, స్వరూప్ బాబు, బాదం భాస్కర్ బాబు, కార్యదర్శి ఇమ్మానియేల్, ట్రెజరర్ భాగ్యరాజు, జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ ఎస్సీ-ఎస్టీ సభ్యులు గుడిపల్లి సురేందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ క్రిస్మస్ పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. లోక కల్యాణం కోసం ప్రభువును ప్రార్థించే దినమే క్రిస్మస్ అని పేర్కొన్నారు.

ఏసుక్రీస్తు శాంతి మార్గాన్ని ప్రపంచానికి చూపారని, ఆయన త్యాగాలు మానవాళికి దిశానిర్దేశం చేశాయని అన్నారు. భగవద్గీత, బైబిల్, ఖురాన్ అన్నీ మానవత్వం, మంచితనం, సద్గుణాలను బోధిస్తాయని తెలిపారు. ఏసుక్రీస్తు చూపిన శాంతి మార్గాన్ని కోట్లాది మంది అనుసరిస్తుండటం సంతోషకరమని పేర్కొన్నారు. ప్రపంచమంతా ఐక్యతతో జీవించాలని ఆకాంక్షించారు. క్రిస్టియన్ స్మశాన వాటిక అభివృద్ధికి తన కుమారుడు, రాష్ట్ర మంత్రి టీజీ ద్వారా రూ.50 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. అలాగే కర్నూలు నగరం మరియు పరిసర గ్రామాల్లో చర్చిలు, కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి సహకారం అందించామని చెప్పారు. గతంలో ఈ చర్చికి హార్స్ వెహికల్ అందజేసిన విషయాన్ని గుర్తు చేశారు. చర్చి అభివృద్ధికి అవసరమైన సహకారం భవిష్యత్తులోనూ కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా క్రిస్టియన్ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. నగరంలో పలు చోట్ల క్రైస్తవులకు ఇతరులు శుభాకాంక్షలు చెప్పడం కనిపించింది. పలు చర్చలలో పేదలకు, వస్త్రాలు దానం చేశారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు.. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు..

**: ఎవరైనా మద్యం తాగి వాహనాలు నడిపితే జైలు శిక్ష తప్పదు.. : జిల్లా ఎస్పీ**



**కర్నూలు డిసెంబర్ 25 ప్రభాతవార్త ప్రతినిధి :** రోడ్డు ప్రమాదాల నివారణకు కర్నూలు పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరం చేశారని, 2025 జనవరి నుండి డిసెంబర్ 20 వరకు 9,025 డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేశారని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ గురువారం తెలిపారు.మద్యం తాగి వాహనం నడపడం వల్లే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని పోలీసులు పలు ప్రాంతాల్లో డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. ఎవరైనా మద్యం తాగి వాహనాలు నడిపితే అటువంటి వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు 1 నెల రోజుల పాటు జైలు శిక్ష ఉండే విధంగా గట్టి చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తెలిపారు.



## భక్తులతో పోటెత్తిన.. మంత్రాలయం



**మంత్రాలయం టౌన్ డిసెంబర్ 25 ప్రభాతవార్త :** పవిత్ర పుణ్యక్షేత్రం మంత్రాలయంలో తిరుమల తర్వాత రెండో తిరుమల గా భక్తులు అధిక సంఖ్యలో లక్షల్లో తరలివస్తున్న శ్రీ మఠం సముదాయాలు ఆన్లైన్లో దొరకకపోవడంతో ఇదే అదునుగా భావించిన ప్రైవేట్ లార్జ్ యజమానులు తమ ఇష్టానుసారంగా లార్జ్ లోని రూము రేట్లు పెంచి భక్తులకు చుక్కలు చూపెడుతున్నారు. రాఘవేంద్ర భక్తుల మొర వినవా అని రాఘవేంద్రుని దర్శనార్థమై విచ్చేసిన భక్తులు మొరపెట్టు కుంటున్నారు. తిరుమల తర్వాత తిరుమల గా పేరు గావించిన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం భక్తులకు సముదాయాలు కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారని భక్తులు ఆవేదన చెందుతున్నారు. ఇదే అదునుగా భావించిన ప్రైవేట్ లార్జులు యజమానులు హోమ్ స్టేలు తయారు చేస్తూ స్వామివారి దర్శనార్థం విచ్చేసే భక్తులను నిలువ దోపిడీ చేస్తున్న పట్టించుకునే నాధులే కరువయ్యారని తిరుమల తర్వాత తిరుమల శ్రీ రాఘవేంద్ర స్వామి అని చెప్పుకోవడం కాదు భక్తులకు సముదాయాలు కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారని వివిధ రాష్ట్రాల నుండి విచ్చేసే భక్తులు అంటున్నారు. ఇంత జరుగుతున్న శ్రీ మఠం పీఠాధిపతులు అధికారులు స్పందించకపోవడం దుర్మార్గమని భక్తులు అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రైవేట్ లార్జెలను మెనూ పాటించే విధంగా చేయాలని అలా పాటించని వారిపై కేసులు నమోదు చేయాలని లేనిపక్షంలో ఈ ప్రైవేట్ లార్జుల పైన యజమానుల కోర్టులో ప్రైవేట్ కేసు వేయాల్సి వస్తుందని వారంటున్నారు. ఇప్పటికైనా భక్తుల సౌకర్యాల దృశ్య ఆలోచించి అన్ని వేళల శ్రీ మఠం సముదాయాలు ఉండేలా చూడాలని వివిధ రాష్ట్రాల నుండి విచ్చేసే భక్తులు కోరుకుంటున్నారు. మరి శ్రీ మఠం అధికారులు సంబంధిత అధికారులు ఏ విధంగా స్పందిస్తారు వేరు చూడాల్సిందే మరి,

## కందుల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

**: రూ 8000మద్దతు ధరతో కొనుగోలు**



**నంద్యాల, డిశంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి** కేంద్ర ప్రభుత్వసంస్థ నాఫెడ్ తరపున మార్క్ఫెడ్ అద్వర్యంలో రూ 8000మద్దత్తుధరతో కందులు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడము జరిగిందని జేసి కార్తిక్ చెప్పారు. నంద్యాల జిల్లాలో కంది కంది పంట 117000 ఎకరాల్లో దాదాపు 70562టన్నుడుల గిగుబడి రావడము జరిగిందన్నారు. డిసిఎంయస్ మరియు ప్రాధమిక సహకార వ్యవసాయ సంఘాల ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడము జరిగిందన్నారు. జిల్లాకు 25200 టన్నులు కొనుగోలు చేసేందుకు ఉత్తర్వులు అందినట్లు మార్క్ఫెడ్ జిల్లాఅదికారి చెప్పారని తెలిపారు. దీనికి అవరమైన గోడౌన్‌లు మరియు రవాణా గురించి కొనుగోలు కమటి ఏర్పాటు చేసి నేటి నుండి మీ రైతు సేవా కేంద్రాలల్లో కందులు అమ్ముకోదలచిన వారు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. రైతులు ఎవరు తక్కువ ధరకు అమ్మకుండా సద్వినియోగము చేసుకోవాలని జేసి సూచించారు.

## జనవరి 2నుండి 9 వరకు కొత్త పట్టాదారు పాస్ బుక్కులు పంపిణీ



**నంద్యాల, డిశంబరు 25, ప్రభాతవార్తప్రతినిధి :** రాష్ట్ర భూపరిపాలన ప్రదాన కమీషనరు అదేశాల మేరకు తిరిగి చేయబడిన గ్రామాల్లో కొత్త పాస్ పట్టాదారు పుస్తకాలు జనవరి 2026 నుండి జనవరి 9వ తేది వరకు పంపిణీ చేయడము జరుగుతుందని జిల్లా కలెక్టరు రాజకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పంపిణీ కార్యక్రమానికి ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని అమె చెప్పారు. అంధ్రప్రదేశ్ భూమి మరియు పట్టాదారు పాస్ పుస్తకాలపై హక్కులు చట్టం1971ప్రకారము పున:సర్వేలో బాగంగా రూపొందించిన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలల్లో రాజకీయ పార్టిల లోగోలు పేర్లను తొలగించి అంధ్రప్రదేశ్ ప్రభుత్వం చిహ్నాన్ని చేర్చడము జరిగిందిన కలెక్టరు చెప్పారు. ఈ నేపద్యములో జిల్లాలోని అన్ని మండలాలు గ్రామాల్లో సజావుగా పారదర్శకముగా పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అదికారులను అప్రమత్తం చేసినట్లు చెప్పారు.కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల పంపినీ సందర్భముగా జనవరి 2నుండి 9వరకు ప్రతి రెవెన్యుగ్రామంలో గ్రామ సభలు నిర్వహించి అర్హులైన పట్టాదారులకు ఎటువంటి పొరపాట్లు లేకుండా పాస్ పుస్తకాలు అంద చేయాలని అదికారులను కలెక్టరు అదేశించారు. పంపిణీ ప్రక్రియలో వెబ్‌ల్యాండ్ రికార్డులతో ముద్రిత పాస్ పుస్తకాలను పూర్తిగా క్రాస్‌చెక్ చేయాలని సంబందితపట్టాదారుల బయో మెట్రిక్ పరికరాలు ముందుగనే అందుబాలుటో ఉంచాలని సూచించారు. విఅర్‌ఓల ద్వారా అన్‌లైన్‌ఈకేవై అప్లికేషన్ ఉపయోగించి పంపినీ ప్రక్రియ చేపట్టాలని లబ్దిదారుల నుండి సరైన రశీదును రిజిస్టరు తప్పనిసరిగా నమోదు చేయాలని తెలిపారు. అలాగే పాతపట్టాదారు పాస్ పుస్తకాలను తిరగి సేకరించాల్సిందిగా కలెక్టరుఅదేశించారు. కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల పంపినీ పై గ్రామ స్థాయిలో విస్తృత ప్రచారము కల్పించి ప్రజాప్రతినిదులు లబ్దిదారులు సహా అన్ని వాటాదారులకు షెడ్యూల్‌ను ముందుగనే తెలియ చేయాలని జిల్లా కలెక్టరు సూచించారు.పంపిణీ కార్యక్రమం సజావుగా సమయపాలనతో జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా వారీ పంపినీ షెడ్యూలును ఈ నెల 30 నాటికి భూపరిపాలన ప్రదాన కమీషనరు కార్యాలయానికి పంపించాలని అదికారులను అదేశిస్తూ ఈ కార్యక్రమాన్ని అత్యతం ప్రాదన్యాతతో బాద్యతాయుతము అమలు చేయలని కలెక్టరు చెప్పారు.

## కురువలు.. రాజకీయంగా ఎదగాలి..!

**: కర్నూలు ఎంపీ. బస్తిపాటి నాగరాజు**



**కర్నూలు డిసెంబర్ 25 ప్రభాతవార్త ప్రతినిధి :** నగరం సమీపంలోని ఏ. పి. మోడల్ స్కూల్ పక్కన శ్రీ భీర లింగేశ్వర స్వామి ప్రాంగణంలో 2026 వ సంవత్సరం క్యాలెండర్ ను కర్నూల్ ఎంపీ శ్రీ బస్తిపాటి నాగరాజు, అధ్యక్షులు పత్తికొండ శ్రీనివాసులు,, ఉమ్మడి కర్నూలు జిల్లా గొర్రెల మేకల సహకార సంఘం చైర్మన్ కే.ఏ.శ్రీనివాసులు, కల్లూరు మండలం సింగిల్ విండో చైర్మన్ పర్ల శేఖర్, గౌరవాధ్యక్షులు కె. కిష్టన్న దిశా కమిటీ సభ్యులు కె. దేవ శంకర్, కురువ కార్పొరేషన్ డైరెక్టర్ కె. రామకృష్ణ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. కె.రంగస్వామి, ఎమ్మిగనూరు ట్రెసరీ సి. టి. ఓ. రఘునందన్, కె ఈశ్వరయ్య, జిల్లా కోశాధికారి కె. సి. నాగన్న, నగర సంఘం కార్యదర్శి బి. రామకృష్ణ,జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు శ్రీలీలమ్మ, ప్రదానకార్యదర్శి అనిత కురువ సంఘం నాయకులు గురువారం ఉదయం క్యాలెండర్ ను ఆవిష్కరించారు.అనంతరం జిల్లా లో నూతన కురువ టీచర్లు, పోలీస్ లకు శాలువా, పూలమాల, భక్త కనకదాసు జ్ఞాపిక తో ఎం. పి. బస్తిపాటి నాగరాజు సత్కరించారు. ఈ సందర్భంగా కర్నూలు ఎంపీ బస్తిపాడు నాగరాజు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లాలో కురువలు అత్యధిక సంఖ్యలో గెలుపొందాలని సూచించారు.జిల్లా అధ్యక్షులు పత్తికొండ శ్రీనివాసులు మాట్లాడుతూ కురువ కులస్థులందరూ ఐక్యంగా ఉండాలని పిల్లలను చదివించాలని ఐక్యమత్యంతో ఉంటే అన్ని సాధించుకుంటారని ఏ సమస్య వచ్చిన కమిటీ సభ్యులు అందుబాటులో ఉంటామని తెలిపారుఈ కార్యక్రమం లో జిల్లా గౌరవ సలహాదారులు పాలసుంకన్న ఉపాధ్యక్షులు పెద్దపాడు ధనుంజయ,. కె. టి. ఉరుకుంద,బి వెంకటేశ్వర్లు, బి. సి. తిరుపాల్, పుల్లన్న, లింగన్న, కె. హనుమంతు, పిలిగుండ్ల నాగన్న, అంపయ్య, కె. ఉరుకుంద,ఓర్వకల్ అల్లబాబు,రేమట సర్పంచ్ వెంకన్న,కె. లక్ష్మన్న, మేకల శేషన్న,తదితరులు పాల్గొన్నారు

## మండల మంటలను.. చల్లార్చ లేరా..!?

### తాంబూలం ఇచ్చాం,, తన్నుకు చావండి ..!

**రాజకీయ నాయకుల స్వార్థ ము. అధికారుల అలసత్వం విరసి ఆదోని ప్రాంత ప్రజల పాలిట శాపమయింది ఆదోని మండలం దాదాపు 46 గ్రామాలతో 1985 లో ప్రవేశపెట్టిన చట్టం ద్వారా ఏర్పడింది 1987 జనవరి 15న పరిపాలన సౌలభ్యం కోసం ఆంధ్రప్రదేశ్లో అన్ని మండలాల ఏర్పాటుతోపాటు ప్రారంభమైంది అప్పటి తాలూకాను విభజించే పరిపాల సౌలభ్యం కోసం చిన్నచిన్న యూనిట్లుగా మండల వ్యవస్థ ఏర్పడింది ఏర్పడింది 2014 లో తెలంగాణ విడిపోవడంతో ఆంధ్రప్రదేశ్లో 13 జిల్లాలను 26 జిల్లాలుగా విభజించి వాటితో పాటు కొన్ని మండలాలను ఏర్పాటుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది అయితే ఆదోని మండలం మాత్రం మొదటి నుండి ఉన్న 46 గ్రామాలతోనే నేటి వరకు కొనసాగింది ఇదిలా ఉండగా 27 ll 2025న వివో ఎంఎస్ 1503 ద్వారా ఆదోని మండలంల రెండుగా విభజిస్తూ పెద్ద తుంబలం ఆదోని మండలాలను ఏర్పాటుకు ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చింది.**






- నాలుగు మండలాలు ఏర్పాటుకు కృషి చేస్తా మంటూ..ఒక వైపు ప్రయత్నం
- మరోవైపు రెండు మండలాలుగా తీర్మానం చేయడం ఏంత వరకు సమంజసం..
- అర్థం కావడం లేందటున్న నియోజకవర్గ ప్రజలు

**ఆదోనివిద్య డిసెంబర్ 25 ప్రభాతవార్త :** మొట్టమొదట మండలాల వ్యవస్థ ఏర్పడినప్పుడు నుండి పెద్ద తుంబలం గ్రామాన్ని మండల కేంద్రంగా చేయాలని ఆ ప్రాంత ప్రజలు విజ్ఞప్తులు చేస్తున్నారు పాలకులు మాత్రం ఈ సమస్యను ఎప్పటికప్పుడు వాయిదా వేస్తూ అదిగో ఇదిగో అంటూ కాలం వెళ్లబుచ్చి అకస్మాత్తుగా పెద్ద హరివాణం తెరపైకి తీసుకురావడంతో పెద్ద తుంబలం చుట్టుపక్కల గ్రామాలు పెద్ద ఎత్తున ఆందోళనలకు శ్రీకారం చుట్టాయి ఈ నేపథ్యంలో గత 30 రోజుల నుండి స్థానిక ఎమ్మెల్యే మంత్రి భరత్ కు తమ గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని విజ్ఞప్తులు చేసిన ఎలాంటి ఫలితం కానరాలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు దీంతో విధి లేని పరిస్థితుల్లో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తున్నారు తమ గ్రామం మండల కేంద్రం కావడానికి అన్ని అర్హతలు ఉన్న పాలకులు తమ ఓటు బ్యాంకును కాపాడుకోవడం కోసం పెద్ద హరివాణం మరియు పెద్ద తుంబలం తమకు రెండు కళ్ళ లాంటివని రెండు కళ్ళ సిద్ధాంతం వల్లి వేస్తున్నా రవి తమ గ్రామంలో ఎన్నో ఏళ్ల నుండి పోలీస్ స్టేషన్ రెండు జాతీయ బ్యాంకులు ప్రాథమిక వైద్య కేంద్రం మరెన్నో ప్రభుత్వ కార్యాలయాలు చుట్టుపక్క గ్రామాలకు సేవలు అందిస్తున్నాయని మిగిలిన ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటుకు ప్రభుత్వ భూమి కూడా..

• వివరాలు 2లో

## పార్టీ బలోపేతానికి కృషి చేస్తా..

**: టిడిపి జిల్లా ఇంచార్జ్ ఆది గుడిసె కృష్ణమ్మ.**

**ఆదోని డిసెంబర్ 25 ప్రభాతవార్త :** పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలుగుదేశం పార్టీ కర్నూలు జిల్లా ఇన్చార్జి ఆది గుడిసె కృష్ణమన్నారు. గురువారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసును మంగళగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాకు జిల్లా ఇన్చార్జి ఇవ్వడంతో బాధ్యత పెరిగిందని నిబద్ధత మరింత బలపడింది. జిల్లాస్థాయిలో సమస్త గత నిర్మాణం క్యాడర్ను మరింత శక్తివంతం చేయడం రానున్న రాజకీయ కార్యక్రమంలో పై విస్తృతంగా చర్చించడం జరిగిందన్నారు. నాపై ఉంచిన నమ్మకానికి మరోసారి కృతజ్ఞతలు తెలియజేస్తూ పార్టీ ఆశయాలు నాయకత్వం సూచించిన దిశ నిర్దేశాల మేరకు జిల్లా అభివృద్ధి పార్టీ విజయం కోసం అంకితభావంతో పనిచేస్తానని రాష్ట్ర అధ్యక్షులకు భరోసా ఇవ్వడం జరిగింది.రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ మార్గదర్శకత్వంతో జిల్లాలో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా ముందుకు తీసుకెళుతున్నట్లు తెలియజేశారు



# వాజ్‌పేయి ఆశయాలను సాధిద్దాం..!

**– మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయ్ 101వ జయంతి వేడుకలు**



**దేవనకొండ, డిసెంబరు 25, ప్రభాతవార్త;** దేశానికి మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయ్ చేసిన సేవలు మరువలేనివి, ప్రతి ఒక్కరూ వాజ్ పేయి ఆశయాలను సాధించాలని బీజేపీ మండల ఉపాధ్యక్షుడు హుసేని, మండల కార్యదర్శులు మహేష్, రాజు పేర్కొన్నారు. మండలకేంద్రమైన దేవనకొండలో గురువారం బీజేపీ జిల్లా అధ్యక్షులు అక్కమ్మతోట రామకృష్ణ, మండల అధ్యక్షుడు బొల్లెద్దుల కిరణ్‌కుమార్ సూచన మేరకు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయ్ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ వాజ్‌పేయి 1924 డిసెంబర్ 25న మధ్యప్రదేశ్ లోని గ్వాలియర్‌లో జన్మించాదన్నారు. బీజేపీ తరపున ప్రధానమంత్రి పదవి పొందిన నాయకుడు అని చెప్పారు. ఈయన మొదటి సారిగా రెండవ లోక్‌సభకు ఎన్నియ్యాదన్నారు. మధ్యలో 3వ, 9వ లోక్‌సభలకు తప్పించి 14వ లోక్‌సభ ముగిసేవరకు పార్లమెంట్‌కు ప్రాతినిధ్యం వహించారన్నారు. ఆయన రెండు సార్లు రాజ్యసభకు కూడా ఎన్నిక కావడం జరిగిందన్నారు. భారతదేశ మాజీ ప్రధాని, మన దేశ పౌరుషాన్ని, పరాక్రమాన్ని పోరాట ప్రతిభను ప్రపంచానికి పరిచయం చేసిన ధీరోదత్తుడు, పోఖ్రాన్ అణు పరీక్షతో అగ్రదేశాల వెన్నులో వణుకు పుట్టించిన దురంధరుడు, సుపరిపాలనకు నిలువెత్తు రూపం, భారతరత్న అటలల్‌బిహారీ వాజ్‌పేయి అని చెప్పారు. ఆయన 1968 నుంచి 1973 వరకు జనసంఘ్ పార్టీకి అధ్యక్షుడిగా పనిచేసి, 1980 నుంచి 1986 వరకు బీజేపీ వ్యవస్థాపక అధ్యక్షుడిగా పనిచేశాడన్నారు. 1996లో తొలిసారిగా ప్రధానమంత్రి పదవీయోగం లభించినా, అది 13 రోజులకే పరిమిత మయ్యిందన్నారు. 1998లో రెండో పర్యాయం ప్రధాన మంత్రి పదవి పొంది 13 మాసాలు పాలించాదన్నారు. 1999లో 13వ లోక్‌సభ ఎన్నికల అనంతరం మరోసారి ప్రధానమంత్రి పదవి చేపట్టి 2004 వరకు పదవిలో ఉన్నారన్నారు. అలుపెరుగని ఈ రాజకీయ నాయకుడికి 1994లో పార్లమెంటీరియన్ అవార్డు లభించిందన్నారు. మొదటి కాంగ్రేసేతర ప్రభుత్వమైన మొరార్జీ దేశాయ్ మంత్రివర్గంలో విదేశీ వ్యవహారాల శాఖను నిర్వహించారన్నారు. అనారోగ్య కారణాల వల్ల క్రియాశీల రాజకీయాల నుంచి తప్పుకున్నాడ్నారు. ఆయన దేశనికి చేసిన విశేష సేవలకు గానూ భారత ప్రభుత్వం 2015 మార్చి 12న భారతరత్న పురస్కారానికి ప్రకించిందన్నారు. ఆయన పుట్టిన రోజు అయిన డిసెంబర్ 25న సుపరిపాలనా దినంగా భారత ప్రభుత్వం ప్రకటించిందన్నారు. 2015 మార్చి 27న రాష్ట్రపతి ప్రణబ్‌ముఖర్జీ, వాజ్‌పేయికి దేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న ప్రదానం చేశారన్నారు. బీజేపీ నాయకులు వెంకటేష్, రాముడు, బజారి, ఆంజనేయులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన క్రీస్తు జన్మ వేడుకలు



**కోవెలకుంట్ల, డిశంబరు 25, ప్రభాతవార్త :** మానవాళి పాప క్షమాపసన కోసం తన ప్రాణాలు అర్పించిన యేసు క్రీస్తు జన్మదిన వేడుకలు ఘనంగా ముగిశాయి. పాపుల పరహార రక్షణకోరకు దేవ దేవుడు మనిషిగా భూమిపై జన్మించి వారి పాపము కొరకు తన ప్రాణాలను కూడా పనంగా పెట్టి శిలువపై



మరణించి తిరిగి లేచిన క్రీస్తు జన్మ వేడుకలు జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో చర్చిల యందుభక్తి శ్రద్దలతో ప్రార్ధనలు చేశారు. గురువారము తెల్లవారుజామున క్రీస్తు మరణించిన శిలువను చేత పట్టిక్రైస్తవులు పాట పాడుచూ స్తుతి గానములతో దేవుని స్తుతిస్తు ఇళ్ల వెంట సువార్తను ప్రకటిస్తు క్రీస్తును స్థుతించారు. సాయంత్రము 2గంటల నుండి 5 గంటల వరకు అన్ని చర్చిల యందు భక్తి శ్రద్దలతో ప్రార్ధనలు చేశారు. అనంతరము అయా చర్చిల అవరణములో సాంస్కృతిక కార్యక్రమాలు చేపేట్టారు ఇందులోయ విజేతులుగా నిలిచిన వారికి బహుమతులను అయా ఫాదర్సు అందించారు.

## ఎస్ఐ జయప్పను సన్మానించి ఎస్సీసెల్ ప్రధాన కార్యదర్శి

**రుద్రవరం, డిసెంబరు 25, ప్రభాతవార్తః** రుద్రవరం మండల నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన జయప్పను నంద్యాల జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి, మండల టీడీపీ నాయకులు కొమ్ములపాటి రాజారావు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర ్భంగా ఎస్ఐ జయప్పను శాలువ పూలమాలలతో ఘనంగా సన్మానించారు. రాజరావు మాట్లాడుతూ పోలీస్ డిపార్టుకు శాంతిభద్రతల పరిరక్షణలో తమవంత సహాయ సహకారాలు అందిస్తామన్నారు.



## మండల మంటలను.. చల్లార్చ లేరా..!?

**(మొదటి పేజీ తరువాయి ) :** అందుబాటులో ఉందని ఇన్ని సదుపాయాలు ఉన్నా తమను విస్మరించడం శోచనియ ము అని పరిస్థితులు ఇలాగే కొనసాగితే వచ్చే ఎన్నికల్లో పాలకులకు సరైన బుద్ధి చెప్తామని మండల సాధన కమిటీ నాయకులు హెచ్చరిస్తున్నారు ఇది ఎలా ఉండగా పెద్దారివాణం ఎక్కడో కర్ణాటక సరిహద్దుల్లో ఉందని పెద్దారివాణం మండలంలో ఏర్పాటు చేసి 16 గ్రామాలను దీన్లో కలపడం పాలకుల అధికారుల నిర్లక్ష్యంగా ఈ 16 గ్రామాల ప్రజలు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు తాము మండల కేంద్రం కు వివిధ పనుల నిమిత్తం వెళ్లాలంటే 30 నుండి 40 కిలోమీటర్లు చుట్టూ తిరిగి వెళ్లాల్సి వస్తుందని దీంతోమండల వ్యవస్థకు అర్థం ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు పరిపాలన ప్రజలకు అనుకూలంగా ఉండాలి గాని ఇలాంటి అవగాహన లేమి నిర్ణయాలు తీసుకుంటున్న స్థానిక ప్రజాప్రతినిధుల పైన అధికారుల పైన ఈ గ్రామ ప్రజలు మండిపడుతున్నారు మొన్న జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఈ 16 గ్రామాల ప్రజలు తాము ఆదోని రూరల్ మండలంగా ఆదోని పట్టణంలోనే కార్యాలయాలు ఉండేటట్లు చూడాలని ఏకగ్రీవ తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపారు ఈ తీర్మానంలో పెద్ద హరివణం ప్రజా ప్రతినిధులు మాత్రం పాల్గొనలేదు దాదాపు నెలరోజులు గడుస్తున్నా తమ్మరను ఏ నాయకులు అధికారులు పట్టించుకోవడంలేదని ఈ 16 గ్రామాల ప్రజలు రిలే నిరాహార దీక్షలు కూడా ప్రారంభించారు కేవలం మండల కేంద్రానికి నాలుగైదు కిలోమీటర్ల దూరం ఉన్న గ్రామాలను కూడా 30 కిలోమీటర్లు దూరం ఉన్న గ్రామాల్లో మండల కేంద్రం ఏర్పాటు చేసి తమను ఇబ్బందులకు గురి చేస్తే రాబోయే స్థానిక ఎన్నికల్లో తమ గ్రామాలు పాల్గొన్న బోవని వారు స్పష్టం చేశారు తమ అనుచరులకు ఏ చిన్న కష్టం వచ్చినా జిల్లా అధికారులకు వద్దకు వెళ్లి క్షణాలు పరిష్కరించే అధికార పార్టీ నాయకులు ప్రజల మధ్య మంటలు పెట్టి చెలికాసుకుంటున్నారని ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదోని నాలుగు మండలాలు ఏర్పాటుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే పార్థసారథి మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు జనసేన పార్టీ మల్లప్ప ఒక వైపు ప్రయత్నం చేస్తుండగా మరోవైపు ఎంపిపి జడ్పీటీసీ స్థానిక ఎంపిటిసిలు సర్పంచులు రెండు మండలాలుగా తీర్మానం చేయడం ఏంత వరకు సమంజసం అర్థం కావడం లేదని నియోజకవర్గ ప్రజలు చర్చించుకుంటున్నారు.

## అరికెర గ్రామంలో మద్యం పట్టివేత



**ఆలూరు, డిసెంబరు 25, ప్రభాతవార్త:** మండల పరిధిలోని అరికెర గ్రామంలో బెల్టుషాపులపై అకస్మిక దాడులు నిర్వహించి నారాయణ అనే వ్యక్తి నుండి ఏడు మద్యం బాటిళ్ళను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామని ప్రొహిబషన్ మరియు ఎక్సైజ్‌శాఖ సి.ఐ.లలితాదేవి తెలిపారు. గురువారం జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎక్సైజ్ ఎస్సై షరీఫ్ మరియు సిబ్బందితో కలిసి దాడులు చేసి మద్యం పట్టుకున్నామని సి.ఐ.తెలిపారు. మండలంలో ఎక్కడైన బెల్టు షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని, అలాగే గ్రామాలలో ఎవరైన మద్యం విక్రయిస్తున్నట్లు తెలిస్తే మాకు సమాచారం ఇవ్వాలని వారి పేర్లను గోప ్యంగా ఉంచుతామని వారు తెలిపారు.

## పేద ప్రజల పక్షాన ఉద్యమాలు చేపట్టేది కమ్యూనిస్టులే..



**పత్తికొండ, డిసెంబరు 25, ప్రభాతవార్త :** దేశంలో రాష్ట్రంలో పేద ప్రజల పక్షాన ఉద్యమాలు చేపట్టేది కమ్యూనిస్టులేనని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.రామచంద్రయ్య, జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య అన్నారు. గురువారం మండల పరిధిలోని దిద్దిచేను కొట్టాల కాలనీలో మరియు కొత్తపల్లి, పందికోన గ్రామాలలో సిపిఐ శతవార్షికోత్సవాలలో భాగంగా వారు పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. వారు మాట్లాడుతు పేద ప్రజలు, కష్టజీవులు కార్మికుల పక్షాన నిరంతరం ప్రజా ఉద్యమాలు చేపట్టేది కమ్యూనిస్టు పార్టీలేనని, దేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని, భూ సంస్కరణల చట్టం, బ్యాంకుల జాతీయకరణ, రాజభరణాలరద్దు, వెట్టిచాకిరి విముక్తికై దున్నేవాడిదే భూమి అన్న నినాదాలతో భూ పోరాటాలు చేపట్టి లక్షలాది ఎకరాలను ప్రజలకు పంచిన ఘన చరిత్ర సిపిఐ కే దక్కిందన్నారు. జనవరి 18న ఖమ్మంలో జరిగే సిపిఐ శతవార్షికోత్సవాల ముగింపు సభకు వేలాదిగా నాయకులు, కార్యకర్తలు తరలి వచ్చి విజయవంతం చేయాలని వారు పిలుపు నిచ్చారు. సిపిఐ నాయకులు కారుమంచి,రామాంజనేయులు, కారన్న, తిమ్మయ్య, పెద్ద ఈరన్న, గిడ్డయగౌడ్, నెట్టికంఠయ్య, హనుమంతు, రవికుమార్ పాల్గొన్నారు.

## ఉప్పలదడియా గ్రామంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**మిడుతూరు, డిసెంబరు 25, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఉప్పలదడియా గ్రామంలోని ఆర్.సి.ఎం, చర్చిలో విచారణ గురువులు డి.మధుబాబు ఆధ్వర్యంలో వివిధ గ్రామాలలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో దివ్యబలి పూజను సమర్పిస్తూ యేసుక్రీస్తు పుట్టుక గురించి గురువు మధుబాబు వాక్య సందేశం ఇచ్చారు. అనంతరం దివ్య సత్ప్రసాద అప్పమును అందజేశారు. గ్రామాల్లో సంఘస్తులు తెల్లవారుజామున టపాకాయలు కాలుస్తూ సంభరాలు చేసుకుంటూ బాలయేసును భక్తిశ్రద్దల నడుమ ఊరేగింపు చేశారు. ఈ కార్యక్రమంలో సహాయ గురువు థోమాస్, సిస్టర్ సహాయరాణి పాల్గొన్నారు.

## గుండెపోటుతో వైసీపీ నాయకుడు మృతి



**రుద్రవరం, డిసెంబరు 25, ప్రభాతవార్తః** మండలంలోని మందలూరు గ్రామానికి వైసీపీ పార్టీ సీనియర్ నాయకుడు శ్రీనివాసరెడ్డి గుండెపోటుతో గురువారం మృతిచెందినట్లు గ్రామస్థులు తెలిపారు. గ్రామస్థుల వివరాల మేరకు శ్రీనివాసరెడ్డి గురువారం గ్రామంలోని తన సన్నిహితులతో మాట్లాడి ఇంటికి వచ్చి గుండెనొప్పిగా ఉందని చెప్పి ఒక్కసారిగా కుప్ప కూలిపోయాడన్నారు. మృతుడు శ్రీనివాసరెడ్డి భార్య నిర్మలమ్మ గ్రామ సర్పంచ్ కావడంతో గ్రామస్థులు కనీ ్నటీ పర్యంతమయ్యారు. శ్రీనివాసరెడ్డి మృతి పట్లపలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు తమ ప్రగాఢ సానుభూతి తెలిపి నివాళ్లు అర్పించారు.

## నూతన ఎస్ఐ జయప్పను మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన నాయకులు



**రుద్రవరం, డిసెంబరు 25, ప్రభాతవార్తః** రుద్రవరం మండలం ఎస్ఐగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన జయప్పను జనసేన నాయకులు మరియు హ్యూమన్‌రైట్స్ నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర ్భంగా రుద్రవరం పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఎస్ఐ జయప్పను జనసేన మండల ఇంచార్జీ మండల గౌడ్ సంఘం అధ్యక్షులు నాగలింగమయ్య గౌడ్, హ్యూమన్‌రైట్స్ మండల అధ్యక్షులు ఎద్దుల చంటి ఓబలయ్య, జనసేన మండల యూత్ లీడర్ మాదం బన్ని, జనార్ధన్, మర్యాదపూర్వకంగా కలిసి శాలువ పూలమాలలతో ఘనంగా సన్మానించారు. శాంతిభద్రతల పరిరక్షణకు తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని ఎస్ఐతో అన్నారు.

## ఘనంగా అటల్ బిహారి వాజ్‌పేయి 101వ జయంతి వేడుకలు



**నందికొట్కూరు, డిసెంబరు 25, ప్రభాతవార్త :** పట్టణంలోని బిజెపి కార్యాలయంలో మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ అటల్ బిహారి వాజ్‌పేయి 101వ జయంతి వేడులకను పట్టణ బిజెపి అధ్యక్షుడు వద్దే వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా బిజెపి రాష్ట్ర సీనియర్ చల్లా దామోదర్‌రెడ్డి, బిజెపి మాజీ కార్యదర్శి గూడూరు రవికుమార్‌రెడ్డి, రామచంద్రుడు పాల్గొని వాజ్‌పేయి చిత్ర చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతు మాజీ ప్రధాని భారతరత్న అటల్ బిహారి వాజ్‌పేయి రాజనీతిజ్ఞుడని దాసినికుడు భారతదేశాన్ని దశా దిశలు మార్చిన గొప్ప నాయకుడని, అంతేకాక ప్రపంచాన్ని ఎదిరించి అనుబాంబు ప్రయోగం చేసిన నాయకుడని, దేశంలోని ప్రతి గ్రామానికి రవాణా సౌకర్యం ఉండాలని గ్రామీణ సడక్ యోజన ద్వారా రోడ్డు సౌకర్యాలు ఏర్పాటు చేశాడని కొనియాడారు. దేశ ప్రధాని నరేంద్రమోడీ వాజ్‌పేయి ఆదర్శాలను పునికి పుచ్చుకొని ప్రపంచంలోనే విశ్వగురువుగా భారతదేశాన్ని తీర్చిదిద్దటంలో నిమగ్నమైన వ్యక్తి, వికసిత్ భారత్ లక్ష్యాన్ని అతివేగంగా అభివృద్ధి చేస్తున్న నాయకుడన్నారు. నేడు అమరావతిలో కూటమి ప్రభుత్వ నాయకులు ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు, కేంద్ర మంత్రి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్.మాధవ్, రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్ వాజ్‌పేయి విగ్రహాన్ని ఆవిష్కరించడం హర్షణీయమని వారు తెలిపారు. పట్టణ ఉపాధ్యాక్షుడు భార్గవ రాముడు, పొలిశెట్టి ఈశ్వర్‌ప్రసాద్, పట్టణ ప్రధాన కార్యదరి ్శ శ్రీకాంత్‌రావు, మహేష్, నాగేంద్ర, మాలిక్‌బాష, బిజెపి కార్యకర్తలు పాల్గ ్నన్నారు.

## ఎస్ఐ తిరుపాలును మర్యాదపూర్వకంగా కలిసిన టీడీపీ నాయకులు



**పాములపాడు, డిసెంబరు 25, ప్రభాతవార్తః** పాములపాడు ఎస్ఐగా బాధ్యతలు తీసుకున్న తిరుపాలును టీడీపీ మండల కన్వీనర్ రవీ ంద్రనాథ్‌రెడ్డి, టీడీపీ క్లస్టర ఇంచార్జీలు హరినాథ్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రావు, సొసైటి చైర ్మన్‌లు గోవిందు, లక్ష్మీకాంత్‌రెడ్డి వివిధ గ్రామాల టీడీపీ నాయకులు స్వాములు, శివశంకర్‌స్వామి, వెంకటేశ్వర్‌రెడ్డి, నాయిని మధుసూధన్‌రావు, భాస్కర్‌రెడ్డి, సురేష్, రామచౌదరి, లింగా సర్పంచ్ బాల మల్లేశ్వర్‌రెడ్డి, హరిప్రసాద్, కరీం బాష, ఆదిరెడ్డి, బాలస్వామి, వేంపెంట మాజీ సర ్పంచ్ రామసుబ్బమ్మ, భాస్కర్, వినయ్‌కుమార్ లింగస్వామి, రాముడు వివిధ గ్రామాల నాయకులు పాములపాడు మాజీ సర్పంచ్ విజయ్‌సింహారెడ్డి, బీసీ సంఘం నాయకులు గట్టు శివశంకర్ గౌడ్, మోహన్ గౌడ్, ఎస్ఐని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## క్రీస్తు పుట్టుక సర్వమానవాళికి పండుగ

**– మునగాలలో ఘనంగా క్రీస్మస్ సంబరాలు**



**నంద్యాల, డిసెంబరు 25, ప్రభాతవార్త ప్రతినిధిః** క్రీస్తుపుట్టుక సర్వమానవాళికి పండుగ అని రైట్. రెవ. మణిబాబు అన్నారు. క్రీస్మస్ వేడుకల్లో భాగంగా గురువారం మునగాలలో క్రైస్తవ సోదరుల నుద్దే శించి ప్రసంగిస్తు క్రీస్తు జన్మదినం ప్రపంచానికి పండుగ దినమని ప్రేమ మార్గంలో ఏవరి మనుసు అయిన జయించవచ్చని సందేశమిచా ్చరు. ప్రేమ, కరుణ, సహనం, అలవాటు చేసుకొని జీవితాన్ని శాంతిమయం చేసుకోవాలన్నారు. సర్వమానవాళికి శాంతి సందేశమిచ్చిన యుగకర్త ఏసుక్రీస్తు జన్మించిన రోజు ప్రపంచానికి పండుగరోజు అన్నారు. ఏసుక్రీస్తు ప్రభులవారు ఈలోకంలో సర్వమానవాళి రక్షణార్థమై తగ్గింపు స్వభావంతో లోకరక్షకుడిగా పశువులపాకలో జన్మించడం జరిగిందన్నారు. ఈసందర్భంగా క్రిస్మస్ పండుగ పురస్కరించుకొని వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో సంఘ పెద్దలు ఎస్.జ్ఞానవరం, పి ప్రభుదాసు, డి యేసన్న, సి. ఓబులేసు, డి జయన్న, సభ్యులు సంటి మహేష్, ప్రసన్నకుమార్, ప్రేమ్, పి అఖీల్, ప్రతాప్, ఏసుదాసు, మనోజ్, శేషన్న,పెద్ద ఎత్తున సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## మానవాళి రక్షణార్థమైన పశువుల పాకలో జన్మించిన క్రీస్తు

**రుద్రవరం, డిసెంబరు 25, ప్రభాతవార్తః** సర్వమానవాళి రక్షణార్థమైన పశువుల పాకలో క్రీస్తు జన్మించారని సిఎస్ఐ రెవ.సురేష్ బాబు అన్నారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా మండల కేంద్రంతో పాటు మండలంలోని క్రైస్తవ సోదరులు బుధవారం మండల పరిధిలోని పలు గ్రామాల్లో వెలసిన చర్చిలను విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. గురువారం అర్ధ రాత్రి నుండి సిలువ ఊరేగింపును ఘనంగా నిర్వహించారు. గురువారం జరిగిన క్రీస్మస్ ప్రభు బోధన ప్రార్ధనలో క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా రెవ.సురేష్‌బాబు, రిటైర్డు రెవ.జాన్‌లు సంఘస్తులకు క్రీస్మస్ సందేశాన్ని క్షుణ్ణంగా బోధించారు. క్రీస్తు తన్నుతాను తగ్గ ్ంచుకొని లోకరక్షకుడిగా పశువుల పాకలో జన్మించారన్నారు. క్రీస్మస్ శుభాకాంక్షలు ఒకరినొకరు తెలుపుకొని కేకలు కట్‌చేసుకున్నారు. క్రీస్మస్ సందర్భంగా మండల కేంద్రంలో చర్చిల అవరణలో సంఘ పెద్దలు పలు సాంస్కృతిక కార్యక్రమాలు కనువిందుగా నిర్వహించారు.

## ఘనంగా క్రీస్మస్ వేడుకలు



**పాములపాడు, డిసెంబరు 25, ప్రభాతవార్తః** పాములపాడు మండలంలోని వివిధ గ్రామాల్లో క్రైస్తవ సోదరులు క్రీస్మస్ వేడుకలను ఘనంగా న్విహించుకున్నారు. బుధవారం రాత్రి నుండి క్రీస్మస్ ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. గురువారం నూతన దస్తులు ధరించి క్రీస్మస్ ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకొని కేకేలు కట్‌చేసి స్వీట్లు పంచుకుని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మండలంలోని వివిధ సంఘాల పాస్టర్లు క్రిస్మస్ పండుగ ముఖ్యసందేశాన్ని తెలియపరిచారు. బానుముక్కల గ్రామంలో సిఎస్ఐ పాస్టర్ రెవ.మోహన గాంధీ, డాక్లర్ మౌనికలు కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు.

## భక్తిశ్రద్దలతో క్రీస్మస్ వేడుకలు

**కొత్తపల్లె, డిసెంబరు 25, ప్రభాతవార్తః** మండలంలోని గురువారం క్రీస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఊరురా క్రీస్మస్ సంబరాలు అంబరాన్ని అంటాయి. అర్ధరాత్రి నుంచే గ్రామాల్లోని చర్చిల్లో సంఘ పాస్టర్ చైర్మన్ భరత్ అవాకర్ బాబు, ఆర్‌సిఎం సంఘం ఫాదర్ బెర్నాడ్‌ల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్ధనలు జరుపుకున్నారు. సిలువను ఎత్తుకొని వీధుల వెంట భక్తీగీతాలాపనతో నృత్యాలతో బానసంచా పేలుస్తు క్రీస్మస్ సంబరాలు చేసుకున్నారు.



## ఘనంగా క్రీస్మస్ వేడుకలు



**ఆళ్లగడ్డ, డిసెంబరు 25, ప్రభాతవార్తః** ఏసుక్రీస్తు జనమదినం సందర్భంగా గురువారం ఆళ్లగడ్డ జనసేన పార్టీ కార్యాలయంలో క్రీస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి జనసేన తాలూక నాయకులు ఇరిగేల రాంపుల్లా రెడ్డి, ఇరిగేల సూర్యనారాయణరెడ్డిలు ముఖ్య అతిధులుగా హాజరయి కేక్ కట్‌చేశారు. ఈసందర ్భంగా జనసేన పార్టీ ఎస్సీ సెల్ తాలూక నాయకులు డాలు రత్నమయ్య మాట్లాడుతూ ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని దేశంలోని ప్రజలంతా సుఖసంతోషాలతోఉండాలని ప్రేమ, కరుణ ద్వారా ప్రపంచ మానవాళిలో ఆనందం నింపిన ఏసుక్రీస్తు జీవితం అందరికి ఆదర్శప్రాయం అన్నారు. అలాగే కూటమి ప్రభుత్వంలో క్రిస్టియన్ పాస్టర్‌లకు క్రీస్మస్ కానుకను అందించడం జరిగిందని రాష్ట్రంలో 8418 మంది పాస్టర్లకు గౌరవవేతనం నిధులు విడుదల చేయడం జరిగిందని ఇచ్చిన మాట ప్రకారం నిధులు విడుదచేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈకార్యక్రమంలో రాలయసీమ జోన్ కమిటీ సభ్యులు మాబు ఉశేన్, రంగస్వామి, సజ్జల నాగేంద్ర, దూదేకుల బాబు, సాధక్, అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాల సెయింట్ మాథ్యూస్ చర్చిలో.. ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**– ముఖ్య అతిథిగా హాజరయిన రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్**



**నంద్యాల, డిసెంబరు 25, ప్రభాతవార్త ప్రతినిధిః** నంద్యాల పట్టణం జ్ఞానపురంలోని సిఎస్ఐ సెయింట్ మాథ్యూస్ చర్చి పాస్టట్-3 నందు క్రిస్మస్ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈవేడుకలకు రాష్ట్ర న్యాయ,మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా చర్చి ప్రాంగణంలో మంత్రి ఫరూక్‌కు క్రైస్తవ పెద్దలు, సంఘ సభ్యులు ఘనస్వాగతం పలికారు. అనంతరం చర్చిలో జరిగిన ప్రత్యేక ప్రార్థనలో మంత్రి ఫరూక్ పాల్గొని మాట్లాడుతూ ప్రేమ, కరుణ, శాంతి అనే సుగుణాలను చాటిచెప్పిన ఏసుక్రీస్తు జన్మదినం మానవవాళికి పండుగ రోజు అని మంత్రి కోనియాడారు. నంద్యాల జిల్లా మతసామరస్యానికి ప్రతీక అని ఇక్కడ అన్నివర్గాల ప్రజలు సోదరభావంతో పండుగలు జరుపుకోవడం సంతోషదాయకమన్నారు. ఈకార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మన్నె కృపాకర్, 33వ వార్డు టీడీపీ ఇంచార్జీ జోసఫ్, 26వ వార్డు టీడీపీ ముఖ్య నాయకులు మల్లెల భాస్కర్, మాజీ కౌన్సి లర్ కొండారెడ్డి, జార్జ్, దివాకర్, శరత్, సందీఫ్, దేవరాజు, ఓబులేసు, మరియు పెద్ద సంఖ్యలో క్రైస్తవ సోదర సోదరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకల్లో ఆళ్లగడ్డ 5వ జిల్లా కోర్టు ఏపీపీ బత్తిని శివప్రసాద్‌రావు

**ఆళ్లగడ్డ, డిసెంబరు 25, ప్రభాతవార్తః** ఏసుక్రీస్తు జన్మ వెనుక ఉన్న అసలు సందేశాన్ని గ్రహించినట్లయితే ప్రేమ, క్షమ, తాయగం, మానవత్వం వంటి విలువలు ఈప్రపంచానికి ఎంత అవసరమో ఆయన బోధనల్లో స ్పష్టంగా చెప్పారని ఆళ్లగడ్డ 5వ జిల్లా కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసూక్యూటర్ బత్తిని శివప్రసాద్‌రావు తెలిపారు. గురువారం ఆళ్లగడ్డ మండల పరిధిలోని బత్తులూరు గ్రామంలో న్యాయవాది అవుకు వెంకటయ్య స్వగృహంలో క్రిస్మస్ పండుగ వేడుకలు నిర్వహించారు. ఈవేడుకలకు ముఖ్య అతిథిగా అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బత్తిని శివప్రసాద్‌రావు హాజరయి క్రీస్మస్‌పండుగ సందర ్భంగా అవుకు వెంకటయ్యచేత కేక్ కట్‌చేసి క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో సీనియర్ న్యాయవాది ఎస్ రమణయ్య, న్యాయవాదులు పి సుబ్బయ్య, తోట నరసయ్య, గోపు శ్రీనివాసులు, ఆర్ లక్ష్మీనరహరి, జి తిరుపాల్‌రెడ్డి, వెంకటప్రసాద్, రఘురామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రీస్మస్ వేడుకలు

**బేతంచెర్ల, డిసెంబరు 25, ప్రభాతవార్త :** ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని మండలంలో క్రీస్మస్ వేడుకలను గురువారం వివిధ చర్చిల్లో ఘనంగా నిర్వహించుకున్నారు. బుధవారం రాత్రి నుండి అర్ధ రాత్రి వరకు జీసస్ రాకను ఆకాంక్షిస్తు ప్రత్యేక ప్రార్ధనలు చేయడం జరిగింది. సిఎస్ఐ, హోసన ్న, బేత్లహేం వంటి ఇతర చర్చిల్లో అయా చర్చిల పాస్టర్లు జీసస్ వ్యాఖ్యాలను వినిపించారు. అనంతరం ఒకరికొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసుకోవడం జరిగింది. వివిధ చర్చిల్లో ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యుత్ కాంతులతో అలంకరణలు ప్రత్యేక అకర్షణగా నిలిచాయి.

## స్వర్గము వీడి భూలోకానికి వచ్చిన దైవం క్రీస్తే..

**– ఘనంగా క్రీస్తు జయంతి వేడుకలు**



**ఆదోనిలీగల్, డిసెంబరు 25, ప్రభాతవార్త;** స్వర్గమును వీడి ఈ భువికి దిగి వచ్చిన క్రీస్తు మానవాళికి వెలుగునివ్వడానికి రావడం జరిగిందని ఆ దినమే క్రీస్తు జయంతిగా కొనియాడుతున్నామని ఆదోని కతోలిక మండిగిరి బాలయేసు చర్చి విచారణ గురువు డీన్ రెవరెండ్ ఫాదర్ జి.ప్రవీణ్ అన్నారు. క్రీస్తు జయంతి వేడుకలను పురస్కరించుకుని గురువారం చర్చిలో వైభవంగా వేడుకలు జరిగాయి. ఈ లోకాన్ని దేవుడు ఎంతగానో ప్రేమించాడని, తనను తాను తగ్గించుకుని భువికి వచ్చి పశుము పాకలో మనకోసం జన్మించాడన్నారు. అపార ఐశ్వర్యవంతుడైన దేవుడిని మానవ శరీరాన్ని ధరించి కఠిన పేదరికాన్ని అనుభించాడన్నారు. ఉన్నత స్థానాన్ని వదులుకుని దీనస్థితిని అనుభవించాడన్నారు. ఈ కార్యక్రమంలో సెయింట్ ఆంతోనీ పాఠశాల సహాయక గురువు ఫాదర్ విన్సెంట్, కన్యస్త్రీలు, క్రైస్తవులు తదితరులు పాల్గొన్నారు. వివిధ చర్చిలలో సీఎస్ఐ హోలి ట్రీనిటీ, విక్టోరియా పేటలోని సీఎస్ఐ చర్చి బెరయ, మహిమ తదితర చర్చిలలో కూడా ఆయా పాస్టర్ల ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి.



# టీడీపీ కర్నూలు జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శికి ఘన సన్మానం

– అబ్దుల్‌సుభాన్ సేవలకు తగిన గుర్తింపు



**హొళగుంద, డిసెంబరు 25, ప్రభాతవార్త;** టీడీపీ కర్నూలు జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శిగా నియమితులైన హొళగుంద మండల టీడీపీ సీనియర్ నాయకులు బి.అబ్దుల్‌సుభాన్‌ను కూటమి నాయకులు పెద్ద ఎత్తున పూలమాలలు, శాలువాలతో గురువారం ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. మండలకేంద్రమైన హొళగుందతో పాటు ఆయా గ్రామాల నుంచి టీడీపీ నాయకులు, కార్యకర్తలు వర్గాలకు అతీతంగా పెద్ద ఎత్తున తరలివచ్చి నూతన టీడీపీ కర్నూలు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ అబ్దుల్ సుభాన్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ టి.తిప్పయ్య, మండల ప్రధాన కార్యదర్శి ఈ.గోవిందగౌడ్, సింగిల్‌విండో డైరెక్టర్ కోనేరు దుర్గయ్య, సీనియర్ నాయకులు తోక వెంకటేష్, మైనార్టీ నాయకులు ఆదాం తదితరులు పాల్గొని మాట్లాడుతూ టీడీపీ పార్టీకై సంపూర్ణ విశ్వాసం, విధేయతలతో తన సేవలను అందించడమే కాక మండలవ్యాప్తంగా కులమతాలకు అతీతంగా గ్రామ గ్రామాన నాయకులతో సత్సంబంధాలను కలిగి ఉండి, ప్రజా సేవ చేస్తున్న అబ్దుల్‌సుభాన్‌ను టీడీపీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శిగా నియమించడం సంతోషంగా ఉందన్నారు. ఆయన హయాంలో గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్, జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ, ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్, హొళగుంద మండల సీనియర్ నాయకులు తదితరులకు పార్లమెంట్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బి.అబ్దుల్‌సుభాన్ కృతజ్ఞతలు తెలియజేశారు. కులమతాలకు అతీతగా గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. అన్నివర్గాల ప్రజలను కలుపుకుని ముందుకెళ్తానన్నారు. టీడీపీ సీనియర్ నాయకులు సమ్మతగేరి సీతయ్య, గాదిలింగ, బాగోడి రాముడు, కోగిల తోట సలీం, మార్కెట్‌యార్డు డైరెక్టర్‌గజ్జహల్లి నభిరసూల్, కో కన్వీనర్ జాకీర్, జనసేన కన్వీనర్ అశోక్, కార్యదర్శి చిన్న, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిదానంద, మాజీ కన్వీనర్ ప్రసాద్, నాయకులు, బుడగజంగాల రామంజి, హుసేన్ పీరా, కరూర్ పీరన్న, కురువ మల్లికార్జున, యువ నాయకుఉలు దిడ్డి తిక్కస్వామి, ఐకల్ మల్లికార్జున, బూత్ కన్వీనర్లు శాలి అమాన్, తాహెర్, ఆలూరు వలిబాషా, మైనార్టీ కమిటీ సభ్యులు కూడ్లూరు సుభాన్, మంగలి సంజీవ్, మంగయ్య, జమియతే అహ్లే హదీస మండల అధ్యక్షులు ముల్లా సాదిక్, ఉపాధ్యక్షులు ముల్లావలి, ప్రధాన కార్యదర్శి మౌలానా, సమీవుల్లా, జామయి, శాలివలిసాబ్, కూడ్లూరు జప్రుల్లా, కూడ్లూరు అమాన్, కూడ్లూరు ఫారుక్ , జాఫర్, అల్తాఫ్, అనస్, ఆయా గ్రామాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తున్న సచివాలయ సిబ్బంది

– హాజరు వేయని సిబ్బంది ప్రజలకు ఎలా సేవలు చేస్తారు… – సచివాలయ సిబ్బందికి నోటీసులు జారీ చేసిన డిప్యూటీ ఎంపీడీఓ



**మద్దికెర, డిసెంబరు 25, ప్రభాతవార్త ;** మండలంలోని వివిధ సచివాలయాల్లో విధులు నిర్వహిస్తున్న 16 మంది సిబ్బందికి హాజరు వేయలేదని సచివాలయ పర్యవేక్షణ అధికారి డిప్యూటీ ఎంపీడీఓ శివకుమార్ వారికి గత మూడు రోజుల క్రితం నోటీసులు జారీ చేశారు. సచివాలయ సిబ్బంది అసలు సచివాలయానికి వస్తున్నట్లా… రానట్లా..? వచ్చినా హాజరు వేయని సిబ్బంది ప్రజలకు ఎలా సేవలు చేస్తారని పలువురు ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ సేవలు వినియోగించుకోవడానికి అనేకమంది ప్రజలు సచివాలయాల చుట్టూ తిరుగుతూ ఉండగా అక్కడ సిబ్బంది కనిపించకపోవడంతో ప్రభుత్వాన్ని తిట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. మద్దికెర వార్తా ప్రతినిధి మంగళవారం సచివాలయం-3 ను విజిట్ చేయగా ఒక మహిళా పోలీసు తప్పా మిగతా సిబ్బంది కనిపించకపోవడం ఆశ్చర్యానికి గురి చేసింది. వైసీపీ ప్రభుత్వంలో నియమితులైన సిబ్బంది కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు తేవడానికి ఇలా చేస్తున్నారా అని పలువురు ప్రజలు చర్చించుకుంటున్నారు.

## దేశానికి వాజ్‌పేయి చేసిన సేవలు మరువలేనివి

– ఘనంగా మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయ్ జయంతి వేడుకలు



**హొళగుంద, డిసెంబరు 25, ప్రభాతవార్త;** దేశానికి మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయ్ చేసిన సేవలు మరువలేనివి బీజేపీ నాయకులు, రాష్ట్ర కౌన్సిలింగ్ మెంబర్ చిదానంద, హొళగుంద సింగిల్‌విండో డైరెక్టర్ ఎ.ఈ.ఎన్.ప్రసాద్ పేర్కొన్నారు. మండలకేంద్రమైన హొళగుందలో గురువారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయ్ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ వాజ్‌పేయి 1924 డిసెంబర్ 25న మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్‌లో జన్మించాడన్నారు. బీజేపీ తరపున ప్రధానమంత్రి పదవి పొందిన నాయకుడు అని చెప్పారు. ఈయన మొదటిసారిగా రెండవ లోక్‌సభకు ఎన్నియ్యాడన్నారు. మధ్యలో 3వ, 9వ లోక్‌సభలకు తప్పించి 14వ లోక్‌సభ ముగిసేవరకు పార్లమెంట్‌కు ప్రాతినిధ్యం వహించారన్నారు. ఆయన రెండుసార్లు రాజ్యసభకు కూడా ఎన్నిక కావడం జరిగిందన్నారు. 1968 నుంచి 1973 వరకు జనసంఘ్ పార్టీకి అధ్యక్షుడిగా పనిచేసి, 1980 నుంచి 1986 వరకు బీజేపీ వ్యవస్థాపక అధ్యక్షుడిగా పనిచేశాడన్నారు. 1996లో తొలిసారిగా ప్రధానమంత్రి పదవీయోగం లభించినా, అది 13 రోజులకే పరిమితమయ్యిందన్నారు. 1998లో రెండో పర్యాయం ప్రధానమంత్రి పదవి పొంది 13 మాసాలు పాలించాడన్నారు. 1999లో 13వ లోక్‌సభ ఎన్నికల అనంతరం మరోసారి ప్రధానమంత్రి పదవి చేపట్టి 2004 వరకు పదవిలో ఉన్నారన్నారు. అలుపెరగని ఈ రాజకీయ నాయకుడికి 1994లో పార్లమెటీరియన్ అవార్డు లభించిందన్నారు. మొదటి కాంగ్రేసేతర ప్రభుత్వమైన మొరార్జీ దేశాయ్ మంత్రివర్గంలో విదేశీ వ్యవహారాల శాఖను నిర్వహించారన్నారు. అనారోగ్య కారణాల వల్ల క్రియాశీల రాజకీయాల నుంచి తప్పుకున్నాడ్నారు. ఆయన దేశానికి చేసిన విశేష సేవలకు గానూ భారత ప్రభుత్వం 2015 మార్చి 12న భారతరత్న పురస్కారానికి ప్రకించిందన్నారు. ఆయన పుట్టినరోజు అయిన డిసెంబర్ 25న సుపరిపాలనాదినంగా భారత ప్రభుత్వం ప్రకటించిందన్నారు. 2015 మార్చి 27న రాష్ట్రపతి ప్రణబ్‌ముఖర్జీ, వాజ్‌పేయికి దేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న ప్రదానం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, రాష్ట్ర కౌన్సిలింగ్ మెంబర్ చిదానంద, హొళగుంద సింగిల్‌విండో డైరెక్టర్ ఎ.ఈ.ఎన్.ప్రసాద్, కాశీ విశ్వనాథ్‌గౌడ్, జనరల్ సెక్రటరీ ఉలిగన్న, మహేష్, బిశ్వాస్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ పండగ రోజు విషాదం..!

: గుండెపోటుతో వైసిపి కార్యకర్త మృతి.. : మట్టి ఖర్చులకు ప్రదీప్ రెడ్డి 20 వేలు ఆర్థిక సాయం



**పెద్దకడబూరు, డిసెంబర్ 25, ప్రభాతవార్త :** మండల పరిధిలో చిన్న తుంబలం గ్రామంలో క్రిస్మస్ పండగ రోజు విషాదం చోటుచేసుకుంది ఎస్సీ కాలనీలో కాలనీవాసులంతా కొత్త బట్టలతో పిండి వంటలతో ఎంతో సంతోషంగా క్రిస్మస్ పండుగ వేడుకలు జరుపుకునే సమయంలో కాలనీకి చెందిన ప్రభుదాస్ (40) అనే వైసిపి కార్యకర్తకు గురువారం ఉదయము ఎనిమిది గంటల సమయంలో చాతి లో నొప్పి ఉందని అనారోగ్యానికి గురి కావడంతో కుటుంబ సభ్యులు హుటాహుటినా ఆసుపత్రికి తీసుకెళ్తున్న క్రమంలోనే మృతి చెందినట్లు కాలనీ వాసులు గ్రామస్తులు విలేకరులకు తెలిపారు క్రిస్మస్ వేడుకల్లో ఎంతో సంతోషంగా ఉన్న వ్యక్తి గంటల వ్యవధి లోనే అనారోగ్యానికి గురై గుండెపోటుతో మృతి చెందడంతో ఒక్కసారి గా గ్రామంలో విషాదం నెలకొంది అకస్మాత్తుగా గుండెపోటుతో ప్రభుదాస్ మృతి చెందడంతో అతని కుటుంబ సభ్యులు రోదిస్తున్న తీరు పలువురుని కంటతడి పెట్టించింది వైసిపి కార్యకర్త మృతి చెందడాన్ని స్థానిక వైసిపి నాయకులు కెపి ఎల్లప్ప బ్రహ్మయ్య బొడ్డన్న తదితరులు ఎమ్మెల్యే తనయుడు ప్రదీప్ రెడ్డికి సమాచారం అందించడంతో వెంటనే ప్రతిపరెడ్డి చిన్న తుంబలం గ్రామానికి చేరుకొని ప్రభుదాస్ మృతి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు అకస్మాత్తుగా గుండెపోటుతో ప్రభుదాస్ మృతి చెందడం బాధాకరమని అతని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు తక్షణ మట్టి ఖర్చులకు 20 వేలు ఆర్థిక సాయం చేశారు కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని వైసిపి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

## మండలవ్యాప్తంగా ఘనంగా క్రిస్మస్ వేడుకలు

– క్రీస్తు సాధారణ జన్మం ఓ వరం

**గడివేముల, డిసెంబర్ 25, ప్రభాతవార్త;** క్రీస్తు జయంతిని పురస్కరించుకొని గురువారం గడివేముల మండలంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గడివేములలోని ఏబీఎం చర్చి, సీఎస్ఐ చర్చిలలో క్రిస్మస్ వేడుకలు చేపట్టారు. ఏబీఎన్ చర్చిలో ఫాస్టర్ జాషువా పాల్గొని దైవ సందేశం వినిపించారు. దేవుడు మనిషిని తన రపంలో సృష్టించి అన్నీ ఇచ్చాడని, ఆయనకు కృతజ్ఞులుగా ఉండి విశ్వాసంతో జీవనం సాగించాలన్నారు. క్రీస్తు ప్రభు తన జన్మం ద్వారా పాపాన్ని, మరణాన్ని పూర్తిగా తుడిచి వేయడం జరిగిందన్నారు. చరిత్రకు క్రీస్తును ఆదర్శంగా తీసుకోవడం జరిగిందని, అది మానవులందరీ అదృష్టంగా భావించాలన్నారు. ఆది యందు ఒక వాక్కు ఉండెను ఆ వాక్యమే దేవుడని తెలిపారు. దేవాధిదేవుడు ఆ జ్ఞానానుసారం మానవాళి కోసం తన కుమారుడిని ఈ లోకానికి పంపడం జరిగిందన్నారు. క్రిస్మస్ అంటేనే సంతోషం, ప్రేమ అన్నారు. క్రీస్తు సాధారణ జన్మం ఓ వరమని చెప్పారు. మండలంలోని ఆయా గ్రామాల్లోని చర్చిలలో క్రిస్మస్ వేడుకలను క్రైస్తవ సోదరులు, సోదరీమణులు ఘనంగా నిర్వహించారు. సంఘ కాపరి, సంఘస్తులు, సంఘ పెద్దలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## నేటి నుంచి రెవెన్యూ సదస్సులు

– తహసీల్దార్ లక్ష్మీనారాయణ



**హాలహర్వి, డిసెంబరు 25, ప్రభాతవార్త;** భూ సమస్యల పరిష్కారం కోసం శుక్రవారం నుంచి మండలంలోని ఆయా గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని తహసీల్దార్ లక్ష్మీనారాయణ గురువారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చుక్కల భూములు, నిషేధిత భూములను క్రమబద్ధీకరణ చేయడం జరుగుతుందన్నారు. అలాగే ప్రభుత్వ భూములుగా నమోదైన పట్టా భూములను కూడా క్రమబద్ధీకరణ చేయడం జరుగుతుందన్నారు. రైతులు రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యలపై అర్జీలు ఇవ్వాలన్నారు. అర్జీలను పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. శుక్రవారం మండలంలోని హాలహర్వి, మాచనూరు, అర్ధగేరి, మెదేహాల్ గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. రెవెన్యూ సదస్సులు గ్రామాలవారీగా ఈనెల 31వ తేదీ వరకు జరుగుతుందని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోలని కోరారు.

## 3న కౌలుట్ల చెన్నకేశవస్వామి దేవస్థానంలో వేలం పాటలు

**దేవనకొండ, డిసెంబరు 25, ప్రభాతవార్త ;** మండలంలోని కప్పట్రాళ్ల రిజర్వ్ ఫారెస్టులో వెలిసిన కౌలుట్ల చెన్నకేశవస్వామి దేవస్థానంలో 2026 జనవరి 3వ తేదీన ఉదయం 10;30 గంటలకు తలనీలాలు, టెంకాయలకు సంబంధించి బహిరంగ వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఆర్.వీరయ్య తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ వేలం పాటలో పాల్గొనే పాటదారులు తలనీలాల వేలం పాటకు రూ.50 వేలు ధరావత్తు చెల్లించి పాటలో పాల్గొనాలన్నారు. అలాగే టెంకాయల వేలంలో పాల్గొనే ప్రతి పాటదారుడు రూ.10 వేలు ధరావత్తు చెల్లించాలన్నారు. ఈ వేలం కాలపరిమితి 29-01-2026 నుంచి 28-01-2027 వరకు ఉంటుందన్నారు. వేలంపాట ముగిసిన వెంటనే ఎహచ్చు పాటపాడిన వారు మొత్తం వేలంలో డిపాజిట్ పోనూ పూర్తిగా చెల్లించి, రశీదు పొందాలన్నారు. దేవస్థాన నియమ, నిబంధనలకు లోబడే పాటదారులు నడుచుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 7569799469 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

## పగిడ్యాల మండలంలో ఘనంగా క్రిస్టమస్ వేడుకలు



**పగిడ్యాల, డిసెంబరు 25, ప్రభాతవార్త :** పగిడ్యాల మండలంలో గురువారం క్రిస్టియన్ సోదరులు క్రిస్టమస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని నెహ్రూనగర్, వీరాపురం, మూర్వకొండ, పాత ముచ్చుమర్రి, కొత్త ముచ్చుమర్రి, వనములపాడు, బీరవోలు, సంకిరేణిపల్లె, పగిడ్యాల, లక్ష్మాపురం, ప్రాతకోట, గణపురంలోని క్రిస్టియన్ సోదరులు బుధవారం అర్ధరాత్రి నుండి గురువారం తెల్లవారుఝామువరకు శిలువను పురవీదులగుండా ఊరేగింపు చేస్తూ క్రీస్తుగీతాలను ఆలపించారు. ఉదయం నూతన వస్త్రాలు ధరించి అయాగ్రామాలలోని చర్చిలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పాస్టర్లు పరిశుద్ధమైన ఏసుక్రీస్తు ప్రపంచమానవాళికి ఇచ్చిన సందేశం అయన మార్గం వివరించారు. క్రిస్టమస్ పర్వదినం పురష్కరించుకుని క్రీడాపోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు.

## వెల్దుర్తి మండలంలో ఘనంగా క్రిస్‌మస్ వేడుకలు

– ఏసుక్రీస్తు జననం మానవాళికి శుభోదయం



**వెల్దుర్తి, డిసెంబర్ 25, ప్రభాతవార్త :** వెలు ద్ర్తి మండలంలో ఏసుక్రీస్తు పుట్టినరోజును పురస్కరించుకొని క్రిస్‌మస్ పండుగను గురువారం క్రైస్తవ సోదరులు ఘనంగా జరుపుకున్నారు. వెల్దుర్తి పట్టణంలోని ఎస్సీ కాలనీ ఎబిఎం చర్చిలో ,వీరన్నగట్టు ప్రాంతం లో, విద్యానగర్, రైల్వేకాలనీ, ఐజినగర్, పశుత్వవైద్యశాల సమీపంలో ఉన్న చర్చీలలో మతగురువులు (ఫాస్టర్లు) ప్రత్యేకప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా చర్చీలను విద్యుత్‌దీపాలతో రంగు రంగులతో అలంకరించారు.క్రైస్తవసోదరులు శాంటాక్లాజ్ బొమ్మలు ఉంచి క్రిస్‌మస్ చెట్లను పెట్టి విద్యుత్ దీపాలతో ముస్తాబు చేశారు.బైబిల్ పఠనం చేసిన అనంతరం గురువులు మాట్లాడుతూ మానవుని పట్ల దేవుని ప్రేమకు ప్రతిరూపం యేసు అన్నారు.యేసు లోకరక్షకుడన్నారు.ఆయన పుట్టిన దినాన్ని క్రైస్తవసోదరులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.ఏసుక్రీస్తు జననం మానవాళికి శుభోదయం అన్నారు.అనంతరం చర్చీలలో కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు.నిరుపేదలకు దుస్తులు పంపిణీ చేశారు.ఇబ్బందుల్లో ఉన్న సాటివారికి సహాయం చేయాలని భక్తులకు వారు ఉపదేశించారు.ఫాస్టర్లు క్రిస్‌మస్ పండుగ,క్రీస్తుపుట్టుక గురించి వివరించారు. ఈ కార క్రమంలో సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.మండలంలోని బొమ్మిరెడ్డిపల్లి, అల్లుగుండు, రామళ్లకోట, కలుగోట్ల, సూదేపల్లి, రత్నాపల్లి,ఎస్. బోయినపల్లి,నర్సాపురం, క్రిష్ణాపురం,బుక్కాపురం, బింగిదొడ్డి, గోవర్దనగిరి, బోగోలుతో పాటు తదితర గ్రామాల్లోని చర్చిల యందు క్రైస్తవసోదరులు కుటుంబసమేతంగా హాజరై ప్రత్యేకప్రార్థనలు చేశారు.

## క్రీడలు మానసికోల్లాసానికి దోహద పడతాయి

– వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్‌రెడ్డి

– రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభించిన తెర్నేకల్ సురేందర్‌రెడ్డి



**దేవనకొండ, డిసెంబరు 25, ప్రభాతవార్త;** క్రీడలు మానసికోల్లాసానికి దోహద పడతాయని వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని తెర్నేకల్ గ్రామంలో గురువారం క్రిస్మస్ సందర్భంగా గ్రామస్తులు రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్‌రెడ్డి పోటీలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెర్నేకల్ గ్రామం అంటే మన రాష్ట్రంలో ఒక మంచి గుర్తింపు ఉందన్నారు. అలాంటి గ్రామంలో తాను జన్మించడం అదృష్టమన్నారు. స్వాతంత్ర్య సమరానికి ముందే తెర్నేకల్‌లో బ్రిటీష్ అధికారులను తరిమిన చరిత్ర ఉందని, పోరాటాలే కాదు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడంలోనూ తెర్నేకల్‌లోని యువతీ, యువకులు ముందు ఉన్నారన్నారు. తెర్నేకల్ పేరును ఈ ఏడాది ఉన్నత స్థాయిలో మన గ్రామ యువతీ, యువకులు నిలిపారని గుర్తు చేశారు. ఏది ఏమైనా క్రీడాకారులు ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక ప్రాంతాల నుంచి తెర్నేకల్‌కు రావడం సంతోషకరమన్నారు. గెలుపు ఓటములు సహజమని, ఓటమి మరలా ఎలా గెలవాలో నేర్పిస్తుందని, క్రీడాకారులకు నూతన ఉత్తేజాన్ని నింపారు. గ్రామస్తులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు స్థానిక వైఎస్సార్ విగ్రహం నుంచి క్రీడా ప్రాంతం వరకు భారీ ర్యాలీగా జన సందోహం మధ్య పూల వర్షంతో వైకాపా రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్‌రెడ్డికి ఘన స్వాగతం పలికారు. తెర్నేకల్ సర్పంచ్ అరుణ్‌కుమార్, కేడీసీసీ మాజీ డైరెక్టర్ ఉమాంబ, ఎంపీటీసీ నామాల శ్రీనివాసులు, ఉప సర్పంచ్ ఈరన్న, మాజీ ఎంపీటీసీలు రాఘవేంద్ర, వీరన్న, రాజు, నారాయణ, మాజీ ఉప సర్పంచ్ సత్యరాజు, పులి నరేష్, ఆలూరు నియోజకవర్గ నాయకులు హాలిగేర, కేశం వెంకట్‌రెడ్డి, అలారుదిన్నె ప్రభాకర్‌రెడ్డి, నారాయణరెడ్డి, ములుగుందం మనోహర్‌రెడ్డి, హర్షవర్ధన్, బిల్లేకల్ హనుమంతరెడ్డి, బన్నూరు సర్పంచ్ పెద్దిరెడ్డి, తురువగల్ రాఘవేంద్రరెడ్డి, రంగనాథరెడ్డి, నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

: ప్రత్యేక ప్రార్థనలల్లో క్రైస్తవ సోదరులు..

**పెద్దకడబూరు, డిసెంబర్ 25, ప్రభాతవార్త :** క్రైస్తవులకు ముఖ్య పండుగ అయిన క్రిస్మస్ వేడుకలు గురువారం పెద్దకడబూరు మండలంలో ఆయా గ్రామాల్లో క్రైస్తవ సోదరులు ఘనంగా జరుపుకున్నారు క్రీస్తు జన్మదిన సందర్భంగా క్రైస్తవ సోదరులు జరుపుకునే అతిపెద్ద పండుగ ఉదయం నుండి చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలో పాల్గొని క్రీస్తును ప్రత్యేక జీతాలతో ఆరాధించారు మండల కేంద్రమైన పెద్దకడబూరు లో సిఎస్ఐ, ఆర్ సి ఎం చర్చిల్లో టిడిపి నేతలు రమాకాంత్ రెడ్డి, మీసేవ ఆంజనేయులు మల్లికార్జున మరియు ఇంద్రసేనారెడ్డి వేరువేరుగా క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు అలాగే బసలదొడ్డి గ్రామంలో టిడిపి సీనియర్ నాయకులు బసలదొడ్డి ఈరన్న క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు వేడుకలను ఉద్దేశించి పాస్టర్ ముత్తు మనోహర్ బాబు, ఫాదర్ రాజేందర్ రెడ్డి లు క్రీస్తు సందేశం ఇచ్చారు ప్రతి క్రైస్తవుడు జాలి దయ కరుణ కలిగి ఉండి క్రీస్తు మార్గంలో జీవించాలన్నారు క్రీస్తు జీవితం అందరికీ ఆదర్శం అన్నారు ప్రార్థన అనంతరం చర్చిల దగ్గర చిన్నారులు వేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని కట్టుకున్నాయి. సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## అటల్ జి జీవితం దేశ ప్రజలకు ఆదర్శం



**ఆదోని, డిసెంబర్ 25 ,ప్రభాతవార్త :** అటల్ జి జీవితం దేశ ప్రజలకు ఆదర్శమని ఆదోని నియోజకవర్గం బిజెపి నాయకులు అన్నారు. భారత మాజీ ప్రధాని భారతరత్న శ్రీ అటల్ బిహారీ వాజ్పేయి శతజయంతి సందర్భంగా ఆదోని శాసనసభ్యులు పార్థసారధి క్యాంప్ కార్యాలయం దగ్గర అటల్ జి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు దేశాయ్ చంద్రన్న మాట్లాడుతూ ఈ దేశంలో ఏదో ఒక రోజున కమలం వికసిస్తుందని నమ్మి రాజకీయాలు చేసినటువంటి నేత అటల్ జి వాజ్పేయి, కార్గిల్ యుద్ధంతో శత్రుదేశం అయినటువంటి పాకిస్తాన్లో వణుకు పుట్టించి మన దేశ యొక్క శక్తిని ప్రపంచానికే చాటిన నేత అటల్ బిహారీ వాజ్పేయిని, నేడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కూడా అటల్ జి అడుగుజాడల్లో దేశ ప్రజలందరికీ సేవలు అందిస్తున్నారని అన్నారు. ఆదోని అసెంబ్లీ కో కన్వీనర్ నాగరాజు గౌడ్, బిజెపి మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉపేంద్ర కుమార్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ విజయ్ కృష్ణ, మండల అధ్యక్షులు తోవి నాగార్జున, మా భాష, ఉషారాజ్, నాయకులు అంజయ్ కుమార్ , రమాకాంత్, కిరణ్,చాన్న బసప్ప, ఆచారి, శ్రీకాంత్, కాశి, భీమేష్ పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**డోన్ రూరల్, డిసెంబర్ 25, ప్రభాతవార్త :** డోన్ పట్టణంలోని వైయస్సార్ నగర్ లోని బైబిల్ మిషన్ చర్చి లో పాస్టర్ రెవరెండ్ బందెల రాజు ఆధ్వర్యంలో క్రిస్టియన్ సోదరులు భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చి పాస్టర్ బందల రాజు మాట్లాడుతూ గుంటూరుకు చెందిన బైబిల్ మిషన్ ప్రెసిడెంట్ రెవరెండ్ డాక్టర్ కె. శామ్యూల్ కిరణ్ సహాయ సహకారాలతో నవంబర్ 25 నుంచి డిసెంబర్ 25వ తేదీ వరకు 2007 వందల కుటుంబాలకు, పాస్టర్లకు నూతన వస్త్రాలను ఉచితంగా పంపిణీ చేయడం, 7000 మందికి అన్నదానం కార్యక్రమాలు నిర్వహించడం, 5000 మందికి ఉచితంగా క్యాలెండర్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు

## చికిత్స పొందుతూ కోలుకోలేక వ్యక్తి మృతి..

**అవుకు, డిసెంబర్ 25, ప్రభాతవార్త:** చికిత్స పొందుతూ కోలుకోలేక వ్యక్తి మృతి చెందిన ఘటన గురువారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు బుధవారం ఉదయం అవుకు మండలం సంగపట్నం గ్రామానికి చెందిన మలిగే అసాన్ సాహెబ్ (66) రామాపురం గ్రామంలోని నాపరాతి డిపో వద్ద బైకుపై ఉండగా వెనకనుంచి మోటార్ సైకిల్ వచ్చి ఢీకొనడంతో అసాన్ సాహెబ్ తలకు, కాళ్లకు రక్త గాయాలయ్యాయి. దీంతో వెంటనే నంద్యాల ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందాడు. మృతుని కుమారుడు మలిగే రసూల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## ఆదోని జిల్లా ప్రకటించేంత వరకు ఆంధోళనలు




**ఆలూరు,డిసెంబరు 25,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాంత ప్రజల అభీష్టం మేరకు ఆదోనిని జిల్లాగా ప్రకటించాలని అంత వరకు ఆంధోళనలు కార్యక్రమాలు ఆగవని వాల్మీకి జేఏసి నాయకులు ఎల్లర్థి అర్జున్, అరికేర వెంకటేష్, భాస్కర్‌నాయుడు, వరుణ్, వాల్మీకి వీరేష్, కురుకుంద,శ్రీరాములు, సూరి, వినయ్ అన్నారు. గురువారం ఆలూరు బస్టాండ్‌లో ఆదోని సాధన కోసం ఆలూరు జేఏసి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 14 రోజులకు చేరింది. రిలే నిరాహార దీక్షలో వాల్మీకి నాయకులు అర్జున్, అరికేర వెంకటేష్, బాస్కర్, వాల్మీకి వీరేష్, వరుణ్, వినయ్, శ్రీరాములు దీక్షలో పాల్గొన్నారు. వీరికి జేఏసి నాయకులు కత్తి రామాంజనేయులు,.భూపేష్, ఎల్లప్ప, చంద్రకాంత్‌రెడ్డి ,రామాంజనేయులు, సంఘీబావం తెలిపారు. అత్యంత వెనుకబడిన ఆలూరు ప్రాంతం అభివృద్ధి చెందాలంటే ఆదోని జిల్లా కావాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి జిల్లా ప్రకటించేంత వరకు రిలే నిరాహార దీక్షలు చేస్తున్న వారికి వాల్మీకి సంఘాల మద్దతు ఉంటుందని, పశ్చిమ ప్రాంతమైన ఆలూరుకు ప్రాజెక్టులు రావాలన్న, నిరుద్యోగ సమస్య తీరి వలసలు ఆగాలన్న ఆదోని జిల్లా అవసరం ఎంతైన ఉందని వారు తెలిపారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**అవుకు, డిసెంబర్ 25, ప్రభాతవార్త:** అవుకు మండలంలో క్రిస్మస్ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ఉన్న చర్చిలలో క్రైస్తవ సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేసి వేడుకలను సంబరంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని ఆర్సి ఎం చర్చ్ ఫాదర్ హరి, సెయింట్ మేరీ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు దీప్తి సిస్టర్ ఆహ్వానం మేరకు చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలకు వైఎస్ఆర్సిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ చల్లా విగ్నేశ్వర్ రెడ్డి హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం చర్చిలో కేక్ కటింగ్ చేసి చిన్నారులకు పంచిపెట్టారు.

## ఆదోనిని జిల్లాగా ప్రకటించాలి



**హాలహర్వి, డిసెంబరు 25, ప్రభాతవార్త;** ఆదోనిని జిల్లాగా ప్రకించాలని జేఏసీ నాయకులు భూపేష్, కత్తి రామాంజనేయులు, యల్లప్పలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో పశ్చిమ ప్రాంత అభివృద్ధికిగానూ తాము సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని తెలిపారు. ఆదోని జిల్లా అయితే ఆలూరు, మంత్రాలయం, ఎమ్మిగనూరు నియోజకవర్గాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. అంతేగాకుండా రాష్ట్ర సంక్షేమ పథకాలు సకాలంలో నిరుపేదలకు అందుతాయన్నారు. ఆదోనిని జిల్లాగా ప్రకటించేంతవరకు ఉద్యమం ఆగదని తెలిపారు. ఆదోని జిల్లా ఏర్పాటు కోసం ప్రజలు పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోసి, అశోక్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు




**హాలహర్వి, డిసెంబరు 25, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన హాలహర్వి, బాపురం, అర్ధగేరి, చింతకుంట తదితర గ్రామాల్లో గురువారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఏసుక్రీస్తు రక్షణ, విమోచన ప్రతిఒక్కరూ ఆనందిస్తూ పండగను ఆచరించాలని దైవజనుడు పాల్ రాజు సూచించారు.ఏసుక్రీస్తు బైబిల్‌లో చెప్పిన విధంగా నడుచుకుని మారు మనస్సు పొందాలని కోరారు. ఏసుక్రీస్తు లోకానికి వెలుగై ఉన్నాడని తెలిపారు. క్రీస్తుకు ఇష్టమైన ప్రేమ, క్షమాపణ, శాంతిని మదిలో నింపుని ప్రతిఒక్కరూ ఏసుక్రీస్తు అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ప్రపంచం అంధకారంలో ఉందని, ఏసుక్రీస్తు ఆ చీకటిని దూరం చేసేందుకు జన్మించారని ఆయన తెలిపారు.

# నంద్యాల హోలీ క్రాస్ కేథడ్రల్‌లో.. ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**: ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్**
**: ప్రేమ, శాంతి మార్గంలో పయనించాలని పిలుపు**



**నంద్యాల, డిసెంబర్ 25 ప్రభాతవార్తప్రతినిధి :** నంద్యాల పట్టణంలోని చర్చి ఆఫ్ సౌత్ ఇండియా (సిఎస్ఐ) నంద్యాల డయాసిస్ పరిధిలోని హోలీ క్రాస్ కేథడ్రల్ మరియు హోలీ క్రాస్ సెంటెనరీ చర్చి (పెద్ద చర్చి) నందు క్రిస్మస్ పర్వదిన వేడుకలు గురువారం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం అక్కడ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు . అలాగే మంత్రి ఫరూక్ గారు చర్చి ప్రాంగణంలో కేక్ కట్ చేసి, క్రైస్తవ సోదర సోదరీమణులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారుఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ లోకరక్షకుడు జన్మించిన ఈ రోజున శాంతి, ప్రేమ, కరుణ అనే సందేశం సమాజంలోని ప్రతి ఒక్కరికీ చేరాలని ఆకాంక్షించారు. సమాజంలో అన్ని మతాల వారు సోదరభావంతో మెలగాలని, మత సామరస్యం దేశానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం క్రైస్తవ మరియు మైనార్టీల సంక్షేమానికి కట్టుబడి ఉందని, వారి అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రెవరెండ్ కొత్తమాసి జోసెఫ్, రెవరెండ్ పాల్ రాజారావు, రెవరెండ్ చంద్రశేఖర్, మున్సిపల్ కమిషనర్, సిఎస్ఐ డయాసిస్ సెక్రటరీ బి. ప్రభుదాస్, అసిస్టెంట్ సెక్రటరీ స్టీవెన్, మాజీ కౌన్సిలర్ మన్నె కృపాకర్, 33వ వార్డు ఇంచార్జ్ జోసెఫ్, 26వ వార్డు టిడిపి ముఖ్య నాయకులు మల్లెల భాస్కర్, మాజీ కౌన్సిలర్ కొండారెడ్డి, జార్జ్, శరత్, దివాకర్, సందీప్, దేవరాజ్ మరియు పెద్ద సంఖ్యలో క్రైస్తవ భక్తులు పాల్గొన్నారు.

# ఆదోనిని జిల్లాగా సాధించుకునేంతవరకు పోరాడతాం

**– బీజేపీ మహిళా నాయకురాలు కౌన్సిలర్ లలితమ్మ**




**ఆదోనిటౌన్, డిసెంబరు 25, ప్రభాతవార్త;** ఆదోనిని జిల్లాగా సాధించుకునేంతవరకు పోరాడుతామని బీజేపీ మహిళా నాయకురాలు కౌన్సిలర్ లలితమ్మ పేర్కొన్నారు. గురువారం ఆదోని జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పి.వి.పార్థసారథి ఆదేశాల మేరకు ఆదోని బీజేపీ పార్టీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో 40వ రోజు రిలే దీక్షల్లో బీజేపీ మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ లలితమ్మ మాట్లాడుతూ ఆదోని, ఎమ్మిగనూరు, పత్తికొండ, ఆలూరు, మంత్రాలయం ఐదు నియోజకవర్గాలను కలిపి ఆదోనిని జిల్లాగా ఏర్పాటు చేసినప్పుడే కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. ఆదోని జిల్లా సాధన జరిగితేనే విద్య, వైద్యం, వ్యవసాయం, సాగునీరు, తాగునీరు అందుబాటులోకి వచ్చి కర్షక, కార్మిక రైతులు అభివృద్ధి చెందుతారన్నారు. అలాగే పరిపాలన సౌలభ్యం పెరుగుతుందని, తద్వారా ఆదోనికి 120 కి.మీ. దూరం వెళ్లి ఉన్నతాధికారులను కలిసే వ్యయప్రయాసాలు తగ్గుతాయన్నారు. తద్వారా ఆదోని చుట్టుపక్కల నియోజకవర్గాలు కూడా దినదినాభివృద్ధి చెందుతాయన్నారు. సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ పెద్ద మనసుతో ఆలోచించి ఆదోని ప్రాంతం అభివృద్ధి కోసం ఆదోనిని జిల్లాగా ప్రకటించాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పద్మావతి, రత్నా భాయ్, మార్కెట్‌యార్డు డైరెక్టర్ వినీతాగుప్తా, డి.సుశీలమ్మ, భాగ్యలక్ష్మి, ఉషారాణి, కామేశ్వరి, అంజలి, సుశీల, పద్మావతి, శ్యామల, ఈశ్వరి, తిమ్మక్క తదితరులు పాల్గొన్ననరు.

# ఘనంగా మాజీ ప్రధాని వాజ్ పేయి జయంతి వేడుకలు.

**: బిజెపిలోకి పలువురు నేతలు చేరికలు**



**ఎమ్మిగనూరు. డిసెంబర్ 25 ప్రభాతవార్త :** ఎమ్మిగనూరు పట్టణంలోని స్థానిక ఎస్బిహెచ్ కాలనీ బిజెపి కార్యలయంలో ఘనంగా మాజీ మంత్రి అటల్ బిహారి వజ్ పేయ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా చిత్రపటానికి పూలమాల వేసి నీవాళ్లు అర్పించారు. అనంతరం మంత్రాలయం ఆత్మ నిర్భార్భారత్ నియోజకవర్గ ఇన్చార్జ్ గురురాజు దేశాయ్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ సిద్ధాంతలు చేస్తున్న దేశ అభివృద్ధి, పథకాలకు ఆకర్షితులైన 24 వ వార్డుకి చెందిన మల్లికార్జున ఆధ్వర్యంలో 100 మందితో చేరారు, చాకలి నాగరాజు, రంగన్న 17వ వార్డు బజారి, లక్ష్మన్న, 14వ వార్డు వీ రఘు, వీరేష్, శ్రీనివాసులు , ఈరన్న, అశోక్ లు పార్టీలో చేరారు వారినీ ఎమ్మిగనూరు, మంత్రాలయం ఆత్మ నిర్భార్భారత్ నియోజకవర్గ ఇన్చార్జ్ గురురాజు దేశాయ్ పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి పార్టీ సిద్ధతలను తెలిపి రాబోయే రోజులో పార్టీకోసం సైనికుల్లాగా పోరాడి గెలుపుకు సహకరించాలని తెలిపారు. అదేవిధంగా మాజీ ప్రదాని అటల్ బిహారి వాజపేయి గారి జయంతి సందర్బంగా బిజెపి నాయకులు కార్యకర్తలు కలసి ప్రభుత్వ ఆసుపత్రిలో బాలింత మహిళలకు పండ్లు, పాలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి లలిత్ జేయిన్, దయాసాగర్ రమణ గౌడ్, బాస్కర్ శిల్పి, గాజుల సురేంద్ర, నందవరం మండల బిజెపి ఉపాద్యాయులు హలహర్వి భీమన్న కార్యకర్తలు భారీ ఎత్తున ఈ కార్యక్రమంలో హాజరయ్యారు.

# క్రైస్తవుల సంక్షేమానికి కృషి చేస్తా

**– టీడీపీ ఇన్‌చార్జి రాఘువేంద్రరెడ్డి**



**మంత్రాలయం, డిసెంబరు 25, ప్రభాతవార్త;** మంత్రాలయం నియోజకవర్గంలోని క్రైస్తవుల సంక్షేమానికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి రాఘువేంద్రరెడ్డి పేర్కొన్నారు. గురువారం తమ సొంత గ్రామమైన మాధవరం సీఎస్ఐ చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుంచి క్రైస్తవ సంఘ కాపరుల కుటుంబానికి నూతన దుస్తులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈనెల 30వ తేదీన నియోజకవర్గంలోని పాస్టర్‌ల అందరికీ నూతన వస్త్రాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా క్రైస్తవ సోదరులకు ఎటువంటి అవసరం వచ్చినా తమను సంప్రదించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం పెద్దలు భూపతి, వినోద్, తిమోతి, పాలరాజు, అధిక సంఖ్యలో క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు

# పాములపాడు ఎస్ఐగా తిరుపాలు బాధ్యతలు

**– శాంతిభద్రతలకు విఘాతం కలిస్తే చర్యలు**



**పాములపాడు, డిసెంబరు 25, ప్రభాతవార్తః** పాములపాడు ఎస్ఐగా గురువారం పి తిరుపాలు బాధ్యతలు చేపట్టారు. సాధారణ బదిలీల్లో భాగంగా పాములపాడులో పని చేస్తున్న సురేష్‌బాబు అనంతపురం జిల్లాకు బదిలీకాగ బ్రహ్మణ కొట్కూరులో విధులు నిర్వహించి పాములపాడుకు ఎస్ఐగా తిరుపాలు బాధ్యతలు చేపట్టారు. ఈసందర బ్ంగా ఎస్ఐ తిరుపాలు మాట్లాడుతూ గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠినచర్యలుంటాయన్నారు. ప్రజలు ఎలాంటి సమస్యలు వచ్చినా పోలీస్‌వారికి తెలియజేయాలన్నారు. ప్రజల సహకారంతో ముందు కు సాగుతానని గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘనలు జరిగినా పోలీసులకు సమాచారం ఇచ్చి సహకరించాలని కోరారు.

# అనారోగ్య బాధితుడికి ఇందిరమ్మ పరామర్శ

**బనగానపల్లె డిసెంబర్ 25 ప్రభాతవార్త :** బనగానపల్లె పట్టణానికి చెందిన హిమాచల్ హాస్పిటల్ అధినేత మంచాల చంద్ర మోళీశ్వరెడ్డి గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న మంత్రి శ్రీ బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరా రెడ్డి గురువారం ఆయనను పరామర్శించారు.దేవుడి దయతో త్వరగా కోలుకోవాలని బాధితుడికి ధైర్యం చెప్పారు.



# 16 గ్రామాలను ఆదోని మండలంలోనే కొనసాగించాలి

**– పెద్దహరివాణంలో కలపొద్దు..**
**– రిలే నిరాహార దీక్ష చేపట్టిన 16 గ్రామాల ప్రజలు**



**ఆదోనిరూరల్,డిసెంబరు 25, ప్రభాతవార్త;** 16 గ్రామాలను ఆదోని మండలంలోనే కొనసాగించాలని, కొత్తగా ఏర్పాటైన పెద్దహరివాణం మండలంలోకి కలపొద్దని 16 గ్రామాల ప్రజలు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఆదోని పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద 16 గ్రామాలకు చెందిన మహిళలు రిలే నిరాహార దీక్షలో కూర్చొన్నారు. ఈ దీక్షల్లో 16 గ్రామాల ప్రజలైన చిన్నగోపాల్‌రెడ్డి, బసాపురం రామస్వామి, నారాయణపురం షాషావలి, ధణాపురం మల్లికార్జున, మదిరే గోవిందు, తిక్కన్న, కడితోట వీరేష్, గణేకల్ ఉరప్పా, శేషన్న, సంతె కూడ్లూరు ఎల్లప్ప, బలదూరు, హుసేని, చాగి రాముడు, ప్రసాద్, హెచ్.లింగప్ప, మదిరె శ్రీనివాసులు తదితరులు పాల్గొని మాట్లాడారు. రవాణా సౌకర్యం సక్రమంగా లేని పెద్దహరివాణంలో తమ గ్రామాలను కలపితే తాము అన్నివిధాలా ఇబ్బందులకు గురవుతామన్నారు. ఆదోని మండలంలోనే తమ 16 గ్రామాలను యదావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఆదోని మండలం తమకు అన్నివిధాలా అనుకూలంగా ఉంటుందని, రవాణా సౌకర్యం ఉంటుందని తెలిపారు. ఆదోని మండలంలోనే తమ 16 గ్రామాలను యదావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు.

**– ఎమ్మెల్సీ బీటీ నాయుడిని కలిసిన 16 గ్రామాల ప్రజలు**

టీడీపీ ఎమ్మెల్సీ బీటీ నాయుడిని 16 గ్రామాల ప్రజలు గురువారం కలిశారు. ఆదోని మండలంలోనే తమ 16 గ్రామాలను కొనసాగించాలని, కొత్తగా ఏర్పడిన పెద్దహరివాణంలోకి కలపొద్దని, ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని వారు కోరారు. స్పందించిన ఎమ్మెల్సీ బీటీ నాయుడు ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు.



# దొంగలు బాబాయో.. దొంగలు..!

**: ఒకే రోజు ఐదిళ్లలో చోరీలు..**
**: గస్తీని విస్మరించిన పోలీసులు?**
**: అధికారుల పర్యవేక్షణ కరువు**
**: ఖాకీలకు దొంగల సవాల్**

**ప్యాపిలి డిసెంబర్ 25 ప్రభాతవార్త:** అరవై నాలుగు కళలలో చోరకళ ఒకటి. చోరకళ కొంతమంది డాక్టరేట్ చేసి దొంగతనాల జోరును సాగిస్తున్నారు? ప్రజల ఆస్తుల, ధన, మానాలను రక్షించడంతో పాటు దొంగతనాలను నివారించాల్సిన పోలీసు శాఖ నిర్లక్ష్యం చోర శాఖామణులకు కలిసి వస్తోంది.ఒకే రోజు ఐదిళ్లలో చోరీలు జరిగాయంటే పోలీసుల పనితీరు ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ప్యాపిలి పట్టణంలో హుసేనాపురం వీధిలో గురువారం ఐదిళ్లలో దొంగతనాలు జరిగినట్లు స్థానికులు తెలిపారు. ఒక ఇంట్లో నాలుగున్నర తులం బంగారు నగలు, మరోక ఇంట్లో రూ50,000ల నగదు, ఇరవై తులాలు వెండి మరో చిన్న చిన్న వస్తువులు పోయినట్లు పోలీసులు తెలిపారు. దొంగతనాల సమాచారం అందుకున్న సీఐ వెంకటరామిరెడ్డి, ఎస్సై నాగార్జున చోరీ జరిగిన ఇళ్లలోకి వెళ్ళి పరిశీలించి బాధితుల నుండి వివరాలను సేకరించారు. ఐదిళ్లలో జరిగిన దొంగతనం పోలీసులకు తలనొప్పిగా మారింది. గతంలో కూడ దొంగతనాలు జరిగాయని, రాత్రులు పోలీసులు గస్తీ తిరుగుతున్నారా లేదా అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు కాలనీలో దొంగతనాలు జరగడం వల్ల



ప్రజలు ఆందోళన చెందుతున్నారు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు తనిఖీలు చేసి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పట్టణంలో జరుగుతున్న దొంగతనాలను నివారించాలని కోరారు.

# మా దగ్గర అధారలు ఉన్నాయి.. వారి వద్ద ఉంటే చూపించండి

**నంద్యాల, డిశంబరు 25,ప్రభాతవార్త ప్రతినిధి**

ఈ స్థలాలు మావి అనే అదారాలు మా వద్ద అన్ని ప్కాగా ఉన్నాయి వారి వద్ద ఏమైన ఉంటే చూపించమనండి అంటు మహిళలు వాగ్వివాదనబమునకు దిగిన సంఘటన నంద్యాల లోని చాబోలి రస్తాలో గురువారము చోటు చేసుకుంది. వివరాలోకి వెల్లితే జిల్లా కేంద్రమైన నంద్యాల స్థలాల వివాదము మరో మారు రచ్చకు ఎక్కింది. నంద్యాల మున్సిపాల్టి పరిదిలో చాబోలి రస్తాలో స్థలాలు వివాదము మరో మారు వివాదస్పదముగా మారింది. అక్కడున్న ఖాళీ స్థలాలు మావి అంటు నంద్యాలకు చెందిన ప్రముఖులు ముందుకు రావడముతో వాటిపై ఎవరికి అదికారము లేదు. మేము 2018లో వీటిని కొనుగోలు చేశామని మహిళలు రచ్చ కోక్కారు. మా వద్ద అన్నిఆదారులుచడాక్యుమెంట్సు పకాంగా ఉన్నాయా వారి వద్ద ఏమైన ఉంటే చూపించాలని పోలీసులతో వాగ్వివాదనమునకు దిగారు. గతంలో కూడా ఈ విషమయంపై వివాదము రేగించి అ సమయంలో పోలీసులకు అదారాలు చూపిస్తు కేసు కూడ నమోదు చేయించాలమని అన్నారు. దీనిపై ఎవరికి అదికాము లేదు మా వద్ద అన్ని ఉన్నామని సాక్షాలు చూపిస్తామని చెప్పారు. దీనికి అక్రమణదారులు వెనుదిగాల్సిన పరిస్తితి ఏర్పడింది

# అటల్ జీ సేవలు మార్గదర్శకంగా.. భావిస్తాం

**నంద్యాల, డిసెంబరు 25, ప్రభాతవార్త ప్రతినిధిః** భారతీయ జనతాపార్టీ మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ అటల్ బిహారి వాజ్‌పాయ్ శతజయంతి వేడుకల సందర్బంగా నందా ్యల జిల్లా బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బిజ్జం సుబ్బారెడ్డి మాట్లాడుతూ అటల్‌జీ రాజకీయ జీవనం ప్రతిఒక ్కరికి ఆదర్శ ప్రాయమైనదని స్ఫూర్తిదాయకమైందన్నారు. నరేంద్రమోడీ విధానాలను ఎంచుకొని సరికొత్త ఒరవడి సృష్టిస్తు ప్రపంచంలోనే అటల్‌జీ మోడీ సుపరిపాలన ఆదర్శంగా అద్భుతంగా ఉందని జిల్లా బిజెపి కిసాన్ మోర్చా అధ్యక్షులు బిజ్జం సుబ్బారెడ్డి కొనియాడారు. రాష్ట్ర అధ్యక్షులు పివి మాదవ్ చేపట్టిన యాత్రలు



రాష్ట్రవ్యాప్తంగా మంచి వాతావరణంలో కొనసాగుతున్నాయని ఖ్యాతిని పెంచేలా ఉన్నా యన్నారు. అలాగే నంద్యాల జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు విగ్రహాప్రతిష్ట కార్యక్రమం యజ్ఞం లాగ చేపట్టి విజయవంతంగా చేశారని బిజ్జం ప్రశంసించారు. జిల్లా కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో అన్ని నియోజకవర్గాల్లో మా కిసాన్ మోర్చా పదాధికారులు వాజ్‌పాయ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారని బిజ్జం సుబ్బారెడ్డి తెలిపారు. త్వరలో రాష్ట్ర అధ్యక్షుల అనుమతితో రైతు చైతన్యం ప్రోగ్రామ్ చేపట్టబోతున్నామని బిజ్జం మీడియాకు తెలిపారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు రుద్రవరం కొశెట్టి చంద్ర, రామచంద్రారెడ్డి, చిరంజీవిరెడ్డి, బొమ్మిరెడ్డి రవి, చాందిని, రాజేష్, బాష్కర్ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి జిల్లా జనరల్ సెక్రెటరీ గా బొగ్గుల కోడిగుడ్ల ఏసేపు ..!

**: అభినందనలు తెలిపిన పలువురు టిడిపి నాయకులు..**



**పెద్దకడబూరు డిసెంబర్ 25 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన పెద్దకడబూరు గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు బొగ్గుల కోడిగుడ్ల ఏసేపు టిడిపి జిల్లా జనరల్ సెక్రెటరీగా ఎన్నికయ్యారు ఈ సందర్భంగా గురువారం ఏసేపు విలేకరులతో మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి జిల్లా పార్టీ కమిటీలో జనరల్ సెక్రెటరీగా పదవి ఇచ్చినందుకు సీఎం చంద్రబాబు నాయుడు కి యువనేత నారా లోకేష్ కు మంత్రాలయం టిడిపి ఇన్చార్జ్ రాఘవేంద్ర రెడ్డికి మాజీ మండల అధ్యక్షుడు బసలదొడ్డి ఈరన్న కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని టిడిపి స్థాపించినప్పటి నుండి పార్టీలో ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నానని ఏ పదవి ఆశించకుండా పార్టీ అభ్యర్థుల గెలుపుకు పనిచేస్తున్నానన్నారు తన సీనియార్టీని గుర్తించి జిల్లా పదవి ఇచ్చి పార్టీ గౌరవించిందన్నారు ఇకనుంచి పార్టీ బలోపేతానికి మరింత బాధ్యతగా కృషి చేస్తానన్నారు జిల్లా జనరల్ సెక్రెటరీగా ఎన్నికైన ఏసేపు కు టిడిపి నాయకులు నాగమ్మ గారి హనుమంత రెడ్డి విజయకుమార్ మునెప్ప సంజీవయ్య ఆయా గ్రామాల టిడిపి నాయకులు అభినందనలు తెలిపారు

# క్రిస్మస్ సంధర్భంగా ఆర్.సి.ఎం.చర్చిలో ప్రార్ధనలు చేసిన ఎమ్మెల్యే

**నందికొట్కూరు,డిసెంబరు 25,ప్రభాతవార్త:** ఎంతో పవిత్రమైన క్రిస్మిస్ పండుగను పురష్కారించుకొని మండల పరిధిలోని బిజినవేముల ఆర్.సి.ఎం, వడ్డెమాను గ్రామంలోని సి.ఎస్.ఐ.చర్చీలలో నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య కుటుంబ సమేతంగా పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతు లోక రక్షకుడు కరుణామయుడైన ప్రభువు చూపిన ప్రేమ, శాంతి,మరియు సేవాబావం మనందరి జీవితాలలో వెలుగులు నింపాలని, రాష్ట్రంలోని ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ప్రభువుని కోరుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ముందుగా ఎమ్మెల్యే నియోజకవర్గం ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుతు కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పెద్దపులి.. రాష్ట్రం దాటిందా..?

**– పెద్దపులిపై ఆంధ్ర, తెలంగాణ అటవీ అధికారుల సంయుక్తంగా గాలింపు**
**– భయాందోళనలో నదితీర ప్రజలు**



**కొత్తపల్లె, డిసెంబరు 25, ప్రభాతవార్తః** నంద్యాల జిల్లా కొత్తపల్లె మండలంలోని అటవీప్రాంతం నుండి కృష్ణానదిలో పెద్దపులి టీ65 రెండు కిలోమీటర్లు ఈతకోడుతూ తెలంగాణలోని అబ్రాబాద్ అరణ ప్రాంతానికి వెళ్లిందంటూ ఓ విడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. నాగార్జునసాగర్, శ్రీశైలం టైగర్ రిజర ్వడు, అబ్రబాద్ అభయారణంలో తరుచుగా పులుల కదలికలు ఉండడంతో ఆ విడియోతో పులుల సంరక్షణపై అటవీశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో గాలింపు చర్యలు చేపట్టారు. గురువారం ఆత్మకూరు రేంజ్ తెలంగాణలోని కొల్లాపూర్ రేంజ్ సిబ్బంది సంయుక్తంగా కలిసి కృష్ణానది బోటులో ప్రయాణించి సంగమేశ్వరం, సోమశిల ప్రాంతాల్లో నదితీరాన నివసించే ప్రజలతో పులి అనవాళ్ళపై అరాతీశారు. అలాగే పులుల సంరక్షణ కదలికలపై అవగాహన కల్పించారు. నదిలో వలలు వేయరాదని జాలర్లకు సూచించారు. సంగమేశ్వరం తీరాన పులి అనవాళ్లు ఏమి కనబడలేదని ఆత్మకూరు ఎఫ్ఆర్‌వో ప్రణిత తెలిపారు. ఆ విడియో గురించి పరిశీలిస్తున్నామన్నారు. తెలంగాణ ప్రాంతాల్లో పులి ఆనవాళ్లు గుర్తించినట్లు అక్కడి సిబ్బంది చెబుతున్నారు. దీంతో ఇరు రాష్ట్రాల నదితీర ప్రాంత ప్రజల్లో భయాందోళన నెలకొంది.

# క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే



**బనగానపల్లె డిసెంబర్ 25 ప్రభాతవార్త :** క్రిస్మస్ పర్వదినాన్ని ఆనందోత్సాహాలతో జరుపు కుంటున్న క్రైస్తవ సోదర సోదరీ మణులకు మాజీ శాసన సభ్యులు కాటసాని రామిరెడ్డి శుభాకాంక్షలు గురువారం తెలిపారు. ఆయన సమాజంలోని బాధితుల పక్షాన నిలబడి ప్రేమను పంచడం... అందరిని సమదృష్టితో చూడటం ద్వారా క్రీస్తు ఆశించిన శాంతియుత సమాజ స్థాపనకు కృషి చేద్దాం అని ఒక ప్రకటన ద్వారా పేర్కొన్నారు.

# నేడు నంద్యాలకు ఎం.పి.డాక్టర్ బైరెడ్డి శబరి రాక



**నంద్యాల హాస్పటల్,డిసెంబరు 25,ప్రభాతవార్త:** నేడు నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్.బైరెడ్డి శబరి నంద్యాలకు రానున్నారని టిడిపి నాయకులు తెలిపారు. శుక్రవారం ఉదయం 9.30 నంద్యాల ఆర్టీసీ బస్టాండు ఆవరణంలో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం, గోస్పాడు మండలం ఎం.కృష్ణాపురం గ్రామంలో ఎం.పి. నిధులతో నిర్మించిన సీసీ రోడ్డు, అలాగే యాళ్ళూరు గ్రామంలో ప్రభుత్వ ఆసుపత్రి పారంభోత్సవాలలో పాల్గొంటారని, అనంతరం మాజీ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారకరామరావు విగ్రహా ఆవిష్కరణ చేస్తారని తెలిపారు, అలాగే నంద్యాల టౌన్ హాల్‌లో ఆహోబిలం పారు వేట ఉత్సవాలకు సంభంధించిన సమీక్షా సమావేశం తరువాత మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు బోమ్మలసత్రం వద్ద ఎం.పి. డా.బైరెడ్డి శబరి ఎం.పి.కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారని ప్రజల నుండి వినతులు తీసుకుంటారని టిడిపి నాయకులు తెలిపారు.

# ఎస్ఎస్‌సి వందరోజుల ప్రణాళికపై సమీక్ష

**కర్నూలు విద్య, డిసెంబరు 25, ప్రభాతవార్తః** ఎస్ఎస్‌సి వందరోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా జిల్లా కలెక్టర్ ప్రభుత్వ రంగానికి చెందిన 361 ఉన్నత పాఠశాలలను 361 మండల, జిల్లా్లస్థాయి అధికారులకు మెంటర్లుగా కేటాయించినట్లు తెలిపారు. మెంటర్లు కేటాయించిన పాఠశాలల్లో పునరావృత బోధన (రీమెడియల్ టీచింగ్), పునశ్చరణ (రివైసన్) సాధన పరీక్షల నిర్వహణ పర్యవేక్షించడంతో పాటు విద్యార్థులను ప్రోత ్సహించడం, పర్యవేక్షించడం ద్వారా 100 రోజుల కార్యచరణ ప్రణాళికను సమర్థవంతంగా అమలుచేయడాన్ని పర్యవేక్షిస్తారు. 100 రోజుల కార్యచరణ ప్రణాళిక అమలు సమీక్షించి మరింత బలోపేతం చేయుటకు జిల్లా కలెక్టర్ జిల్లా మరియు మండలస్థాయి అధికారులతో సమావేశం 26న ఉదయం సునయన అడిటోరియంలో నిర్వహించనున్నట్లు తెలిపారు.

# రోడ్లను కమ్మేస్తున్న.. కారు మంచు



**కోవెలకుంట్ల,డిశంబరు 25,ప్రభాతవార్త :** ంగ్రామీణ ప్రాంతాలో కారు మంచు రోడ్లను కమ్మేస్తు పగలు కూడా లైన్కుట వేసుకుని వాహనాలు నడుపాల్సిన దుస్తితి దాపురించింది. ఈ చిత్రాలు చూస్తే మీకే అర్థము అవుతుంది,.